PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 146 | విజయవాడ, శుక్రవారం 29 డిసెంబర్ 2023 | 12 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 29 December 2023 | Rs

ఎంఎస్‌పి, రుణమాఫీ, విద్యుత్ బిల్లులు రద్దు కోరుతూ..

పోరాటాలు తీవ్రతరం

- సంయుక్త కిసాన్ మోర్చా జనరల్ బాడీ సమావేశం నిర్ణయం

• లోపలి పేజీలో..•

ఖతార్‌లో 8మంది భారత నౌకాదళ మాజీ అధికారులకు ఉపశమనం

న్యూఢిల్లీ : గూఢచర్యం ఆరోపణలతో మరణశిక్ష విధించబడిన ఎనిమిదిమంది భారత నౌకాదళ మాజీ అధికారుల శిక్షను తగ్గిస్తూ ఖతార్ కోర్టు గురువారం తీర్పునిచ్చింది. వీరికి ఎన్నేళ్ల జైలు శిక్ష విధించారన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. తీర్పునకు సంబంధించి పూర్తి వివరాల కోసం ఖతార్ అధికారులతో చర్చిస్తున్నామని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ కేసులో తదుపరి చర్యలు చేపట్టేందుకు న్యాయ బృందంతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. భారత్‌కు చెందిన ఎనిమిదిమంది నౌకాదళ మాజీ అధికారులు ఖతార్‌లోని అల్ దహ్రా సంస్థలో పనిచేస్తున్నారు. ఈ ఎనిమిది మందిని గూఢచర్యం ఆరోపణలతో ఖతార్ అధికారులు 2022 ఆగస్టులో నిర్బంధంలోకి తీసుకున్నారు. వారికి మరణ శిక్ష విధిస్తూ ఈ ఏడాది అక్టోబరులో అక్కడి కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై కేంద్ర విదేశాంగ శాఖ ఖతార్‌లోని అప్పీల్ కోర్టులో పిటీషన్ వేసింది.

రబీలోనూ తరుగే

- డిసెంబర్ ముగుస్తున్నా సాగని సాగు • ఇప్పటికి 11 లక్షల ఎకరాలు తక్కువ

రబీ సాగు (లక్షల ఎకరాలు)

పంట	సీజన్ సాధారణ సాగు విస్తీర్ణం	డిసెంబర్ 27కు కావాల్సిన సాగు	సాగైంది
వరి	19.77	6.60	2.90
చిరుధాన్యాలు	8.00	3.92	3.07
పప్పుధాన్యాలు	22.77	17.35	10.47
ఆహారధాన్యాలు	50.80	27.87	16.47
మొత్తం	**55.95**	**30.87**	**19.07**

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రబీ సేద్యం కూడా తరుగులోనే ఉంది. డిసెంబర్ ఆఖరొచ్చినా సాగు సాగట్లేదు. ఇప్పటికి కావాల్సిన సాధారణ సాగు విస్తీర్ణంలో పదకొండు లక్షల ఎకరాలు తక్కువ నమోదైంది. వరి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, అన్నీ తక్కువే సాగయ్యాయి. కరువు, వర్షాభావం, డ్రైస్పెల్స్ మూలంగా ఈ తడవ ఖరీఫ్‌లో పాతిక లక్షల ఎకరాలు సేద్యం లేక బీడు పడ్డాయి. సాగైన పంటలూ దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో వచ్చిన మిచౌంగ్ తుపాను పండిన కాస్తంత పంటనూ ఊడ్చేసింది. ఖరీఫ్ నష్టాల నుంచి బయట పడేందుకు రైతాంగం రబీ పంటలపై ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ప్రాజెక్టుల్లో నీటి కొరత కారణంగా సాగుకు నీరివ్వబోమని చాలా చోట్ల ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలు వేయాలని సూచించింది. సబ్సిడీపై విత్తనాలిస్తామని హామీ ఇచ్చింది. అయినప్పటికీ రబీ సాగులో అంతగా పురోగతి లేదు.

34 శాతమే

రాష్ట్రంలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 56 లక్షల ఎకరాలు కాగా డిసెంబర్ 27 వరకు 19 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. సీజన్ నార్మల్‌లో 34 శాతమే సాగు నమోదైంది. కాగా ఈపాటికి సాగు కావాల్సిన విస్తీర్ణం 30.87 లక్షల ఎకరాలు. ఆ ప్రకారం చూస్తే 62 శాతం పంటలు సాగయ్యాయి. కాగా నిరుడు ఇదే సమయానికి 26.50 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. గతేడాది కంటే ఈ మారు ఏడు లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. రబీలో ఆహార ధాన్యాలు ఎక్కువ వేస్తారు. వరి, శనగ, మినుము, మొక్కజొన్న, పెసర, జొన్న సాగు అధికం. ఈ పంటలు సైతం తగ్గాయి. వరి 15 శాతం, శనగలు 51 శాతం, మినుములు 44 శాతం, పెసలు 22 శాతం, మొక్కజొన్న 33 శాతం, జొన్నలు 52 శాతం సాగయ్యాయి. వాణిజ్యపంట పొగాకు ఈ తడవ కొంత వరకు బానే పడింది. ఇప్పటికి 92 శాతం వేశారు.

ఇంకా రెండు నెలలే

రబీ కాలం అక్టోబర్ నుంచి మొదలైంది. ఇప్పటికి మూడు మాసాల సమయం పూర్తయింది. రబీ పంటలకు ఇదే అదను. సరిగ్గా ఇప్పుడే వర్షాభావం తిష్టవేసింది. మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రబీ పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తిరిగి విత్తుకోవాల్సి వచ్చింది. సాధారణంగా రబీ సాగులో సింహభాగం డిసెంబర్‌తోనే ముగుస్తుంది. వరి, మరికొన్ని పంటలు జనవరి, ఫిబ్రవరిలో సాగవుతాయి. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో కేవలం వరి నాట్లు మాత్రమే మార్చి రెండవ వారం వరకు పడతాయి. ప్రస్తుతం నెలకొన్న ధోరణి చూస్తుంటే రబీలో సైతం సాధారణ సాగును చేరే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.

కెప్టెన్ విజయకాంత్ కన్నుమూత

చెన్నై : ప్రముఖ నటులు, డిఎండికె వ్యవస్థాపకులు విజయకాంత్ (71) ఇకలేరు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న విజయకాంత్ చికిత్స పొందుతూ గురువారం ఉదయం కన్నుమూశారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతోపాటు కోవిడ్ కూడా సోకినట్లుగా వైద్యులు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌లు విజయకాంత్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి, నివాళిఅర్పించారు. శుక్రవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. 1952 ఆగస్టు 25న తమిళనాడులోని మధురైలో విజయకాంత్ జన్మించారు. ఆయన అసలు పేరు నారాయణన్ విజయరాజ్ అళగర్‌స్వామి. తల్లిదండ్రులు కెఎన్ అళగర్‌స్వామి, ఆండాళ్ అజగర్‌స్వామి. విజయకాంత్‌కు భార్య ప్రేమలత, ఇద్దరు కుమారులు ఉన్నారు. 27 ఏళ్ల వయసులో విజయకాంత్ 'ఇనిక్కుమ్ ఇలమై' (1979)తో ప్రతినాయకుడి పాత్రతో ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అప్పటి నుంచి 2015 వరకు 150కిపైగా చిత్రాలో నటించారు. 2006లో డిఎండికె పార్టీని స్థాపించి రాజకీయరంగ ప్రవేశం చేశారు. 2006 ఎన్నికల్లో డిఎండికె పార్టీ స్థాపించి, ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.

విజయవాడ ధర్నా చౌక్‌లో మున్సిపల్ కార్మికులతో కలిసి సమ్మెలో పాల్గొన్న వి.శ్రీనివాసరావు (వార్త 2లో)

చర్చలు అసంపూర్ణం

- మున్సిపల్ సంఘాలతో 13 డిమాండ్లపై సుదీర్ఘ చర్చ
- స్పష్టమైన హామీ కోసం నాయకుల పట్టు
- సమ్మె కొనసాగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. రెండున్నర గంటలపాటు 13 అంశాలపై జరిగిన చర్చల్లో ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లేకపోవడంతో సమ్మె కొనసాగిస్తామని నాయకులు ప్రకటించారు. గురువారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో జరిగిన చర్చలకు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు), ఎఐటియుసి, టిఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, ఎంఆర్‌పిఎస్ సంఘాల తరుపున నాయకులు హాజరయ్యారు. ప్రభుత్వం నుండి మంత్రితోపాటు సిఅండ్‌డిఎంఎ పి.కోటేశ్వరరావు, ఆప్కాస్ ఎమ్‌డి వాసుదేవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సిఎం హామీ ఇచ్చిన విధంగా సమానపనికి సమానవేతనం, ఉద్యోగాల పర్మినెంటు, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్కు అలవెన్సు, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 జీతం తదితర డిమాండ్లపై చర్చించారు. సమావేశం అనంతరం సిఐటియు అనుబంధ సంఘ నాయకులు కె.ఉమామహేశ్వరరావు, బి.సోమయ్య, ఉకుకూటి రాజు, ముత్యాలరావు, జ్యోతిబసు, సునీల్‌కుమార్, ఎఐసిటియు నాయకులు గొల్లపూడి ప్రసాదు తదితరులు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన విధంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని కోరారు. ఆప్కాస్ (అవుట్‌సోర్సింగ్)లో 90 వేలమంది ఉన్నారని, వారికీ పనికి తగిన సమానవేతనం ఇవ్వాలని కోరగా వారికి చేయడం సాధ్యం కాదని మంత్రి తెలిపారని, దీనికి అభ్యంతరం తెలిపామని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా 8,9 పిఆర్‌సిలకు సంబంధించి బేసిక్‌పే రూ.3,900, రూ.6,700 అమలు జరిగిందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు 11వ పిఆర్‌సి బేసిక్‌పే రూ.20 వేలు అమలు చేయాలని, ఆప్కాస్ నిబంధనల్లో పేర్కొన్న విధంగా ఉద్యోగులుగా గుర్తించి జీతాలు ఇవ్వాలని పట్టుబట్టినట్లు తెలిపారు. కొన్ని అంశాలపై మంత్రివర్గ

మిగతా5లో

అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు

అవాస్తవాలు చెప్పడం మానుకోవాలి

- ముఖ్యమంత్రికి సంఘాల బహిరంగ లేఖ

• లోపలి పేజీలో..•

భూ యాజమాన్య హక్కు చట్ట సవరణపై పిల్

'వైకోం' శతాబ్ది సావనీర్ ఆవిష్కరణ

వైకోం సత్యాగ్రహ శతాబ్ధి ఉత్సవాలు సందర్భంగా సావనీర్ ఆవిష్కరిస్తున్న విజయన్, స్టాలిన్

చెన్నై : కుల వివక్షకు వ్యతిరేకంగా సాగిన వైకోం సత్యాగ్రహం శతాబ్ది ఉత్సవాల ప్రత్యేక సావనీర్‌ను కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు పినరయి విజయన్, ఎంకె స్టాలిన్ ఆవిష్కరించారు. తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యాన గురువారం చెన్నైలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినరయి విజయన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ద్రవిడ కజగమ్ అధ్యక్షులు కె.వీరమణి, మంత్రులు, ఇతర అధికారులు పాల్గొన్నా రు. షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించాల్సి ఉన్నా.. సోమవారం ఉదయం ప్రముఖ నటులు, డిఎండికె వ్యవస్థాపకులు విజయ్‌కాంత్ మరణించడంతో సాదాసీదాగా నిర్వహించారు. 1924లో అప్పటి ట్రావెన్‌కోర్ రాజ్యంలో ఉన్న వైకోం ఆలయ ప్రవేశం కోరుతూ శాంతియుతంగా, అహింసాయుత పద్ధతిలో జరిగిన ఆందోళన 'వైకోం సత్యాగ్రహం'గా పేరుగాంచింది. ఇవి రామసామి పెరియార్ నేతృత్వంలోని ఈ సాగిన ఆందోళనకు ట్రావెన్‌కోర్ ప్రభుత్వం దిగిరాక తప్పలేదు.

దేశానికే ఆదర్శంగా వైకోం సత్యాగ్రహం : విజయన్

కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగిన వైకోం సత్యాగ్రహం తరువాత కాలంలో దేశంలోని అనేక ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచిందని కేరళ ముఖ్యమంత్రి విజయన్ తెలిపారు. ఈ సత్యాగ్రహం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినందుకు తమిళనాడు ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ను అభినందిస్తూ విజయన్ ఒక ప్రకటన విడుదల

మిగతా5లో

చంద్రబాబుతో డికె శివకుమార్ చర్చ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత డికె శివకుమార్ చర్చించారు. బెంగళూరులో టిడిపి ఫోరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి విమానంలో చంద్రబాబు బెంగళూరు వెళ్లారు. నాగపూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి వెళ్లేందుకు శివకుమార్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. అదే సమయంలో విమానం దిగిన చంద్రబాబును శివకుమార్ చూసి అక్కడికి వచ్చారు. అనంతరం ఇద్దరూ పక్కకు వెళ్లి సుమారు రెండు నిమిషాలపాటు ఏకాంతంగా చర్చించుకున్నారు. ఏ అంశాలపై చర్చించారనే అంశం తెలియాల్సి ఉంది.

పెన్షన్‌తోపాటు సందేశం

- లబ్దిదారులకు అందించండి
- కలెక్టర్లకు సిఎం సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జవనరిలో పెంచి ఇచ్చే పెన్షనతోపాటు తాను వ్యక్తిగతంగా రాసిన లేఖను, వీడియో సందేశాన్ని కూడా లబ్దిదారులకు అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక, ఆసరా, చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభం తదితర కార్యక్రమాలపై గురువారం క్యాంపు కార్యాలయంలో ఆయన కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరిలో మూడు, ఫిబ్రవరిలో ఒకటి మొత్తం నాలుగు ప్రధాన కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్‌లాంచ్ కార్యక్రమాలు ఉంటాయని అవన్నీ సక్రమంగా నడిచేలా కలెక్టర్లు చూసుకోవాలని తెలిపారు. జనవరి ఒకటోతేదీ నుండి వైఎస్ఆర్ పెన్షన్ కానుక మూడువేలకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఎనిమిదోతేదీ వరకూ ఈ కార్యక్రమం ఉంటుందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.400 కోట్లు పెన్షన్ల కోసం ఖర్చు చేస్తే ప్రస్తుతం రూ.1950 కోట్లు ఖర్చు చేస్తున్నామని, 66 లక్షల పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని, అలాగే ఆసరా జనవరి 23వ తేదీ నుండి 31 వరకూ ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి ఐదోతేదీ నుండి 14 వరకు చేయూత కొనసాగుతుందని వివరించారు. ఈ నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, ఉత్సాహవంతులు, ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కోరారు. అవ్వాతాతల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ తీసుకొచ్చి ఇస్తున్నామని చెప్పారు. కేవలం పెన్షన్ కార్యక్రమం కోసమే రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఆసరా కోసం రూ.25,570 కోట్లు ఖర్చు చేశామని, మూడు విడతలుగా రూ.19,195 కోట్లు ఇచ్చామని, చివరి ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.6,400 కోట్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 22వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే అన్ని కార్యక్రమాల ద్వారా విజయగాథలను వీడియో రూపంలో చిత్రీకరించాలని, ఉత్తమమైన వాటికి సచివాలయాల స్థాయిలో రూ.10 వేలు, మండల స్థాయిలో రూ.15 వేలు, నియోజకవర్గస్థాయి లో రూ.20 వేలు, జిల్లాస్థాయిలో రూ.25 వేలు బహుమతిగా ఇవ్వాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 15,16 తేదీల్లో ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఆసరా కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

పేదలకు చదువు దూరం

- విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలి
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఆదర్శ ఎం.సాజి

సమావేశంలో మాట్లాడుతున్న ఆదర్శ ఎం.సాజి

ప్రజాశక్తి - అల్లూరి సీతారామరాజు నగర్ నుంచి ప్రత్యేక ప్రతినిధి

దేశంలో విద్య చాలా ఖరీదైందని, పేదలు చదువుకు ఆమడ దూరంలో ఉంటున్నారని ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఆదర్శ్ ఎం.సాజి అన్నారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభలో ఆయన మాట్లాడుతూ... మోడీ గద్దినెక్కిన తరువాత హిందూ, హిందూత్వ, హిందూస్తాన్‌గా మార్చాలని చూస్తున్నారని, ఇది భిన్నత్వంలో ఏకత్వానికి విరుద్ధమన్నారు. రాజ్యాంగంలోని ఇండియా, భారత్ అని పొందుపరిస్తే, మోడీ సర్కార్ ఇండియాను తొలగించి, భారత్ అని మాత్రమే పేర్కొంటుందన్నారు. ఎన్ఇపిలో ఉచిత, నిర్బంధ విద్యను తొలగించారని విమర్శించారు. విద్య వ్యవస్థను ఎన్ఇపి తిరోగమనం వైపు నడిపిస్తోందన్నారు. షైనింగ్ ఇండియా అని ప్రధాని అంటున్నారని కాని ప్రస్తుతం క్రైయింగ్ ఇండియాగా ఉందన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో పెంచిన ఫీజులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. మోడీ పాలనలో రెండు లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారన్నారు. డబ్బుంటే చదువు, లేకపోతే చదువు లేదన్న రీతిలో దేశంలో విద్యా వ్యవస్థ ఉందని విమర్శించారు. ప్రధాని మోడీ తెల్లారితే డిజిటల్ ఇండియా గురించి మాట్లాడుతున్నారని, అయితే దేశంలో 6,36,962 పాఠశాలల్లో ఒక్క కంప్యూటర్ కూడా లేదని తెలిపారు. స్వచ్ఛ భారత్ గురించి ప్రసంగాలిస్తారని, కానీ దేశంలో 78,854 పాఠశాలల్లో బాలికలకు బాత్రూమ్‌లు లేవని తెలిపారు. దేశంలో 1,99,870 పాఠశాలల్లో విద్యుత్ సరఫరా లేదన్నారు. మరోవైపు మధ్యాహ్నం భోజనం నిధుల్లో కోత విధిస్తున్నారన్నారు. దేశంలో 2016 నుంచి 2022 వరకు ప్రతి రోజూ 36 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు లేరనే పేరుతో పాఠశాలల విలీనంతో స్టూడెంట్ కాంప్లెక్స్ తీసుకొస్తున్నారని, రిజర్వేషన్లను అంతం చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో ఎటువంటి పాత్ర లేని ఆర్ఎస్ఎస్ ఏదో గొప్ప సంస్థగా కలరింగ్ ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజ మార్పు కోసం జరిగే పోరాటంలో 230 మందికి పైగా ఎస్ఎఫ్ఐ నేతలు తమ జీవితాలను త్యాగం చేశారని, ప్రజల కోసం పోరాటం మన బాధ్యతని సూచించారు.

ఎస్ఎఫ్ఐ పోరాటాలు భేష్!

- జెఎన్‌టియుకె విసి జివిఆర్ ప్రసాద్‌రాజు

3

మావో ఆలోచనలే నేటికీ చైనాకు మార్గదర్శకాలు

- 139 జయంతి వేడుకలో జిన్‌పింగ్

• లోపలి పేజీలో..•

యాపిల్ హెచ్చరికలు నిజమే

- పెగాసస్‌తో పాత్రికేయులపై నిఘా
- ది వైర్ వ్యవస్థాపక సంపాదకుడుసహా మరొకరి ఫోన్‌లో గుర్తింపు
- మోడీ ప్రభుత్వ నిర్వాకంపై ఆమ్నెస్టీ నివేదిక



న్యూఢిల్లీ : రాజకీయ ప్రత్యర్థులు, పాత్రికేయులు, మానవ హక్కుల కార్యకర్తలపై నిఘా పెట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్‌ను ప్రయోగిస్తోందంటూ గతంలో తీవ్రమైన ఆరోపణలు రాగా, కేంద్రం తిరస్కరించింది. తాజాగా మరోసారి ప్రభుత్వం ఈ తరహా చర్యలకు పాల్పడిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, వాషింగ్టన్ పోస్ట్ సంయుక్తంగా జరిపిన పరిశోధనలో బయటపడింది. ప్రజాదరణ కలిగిన ఇద్దరు పాత్రికేయులను పెగాసస్ స్పైవేర్ ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకున్నదని ఆ పరిశోధనలో తేలింది. పరిశోధనకు సంబంధించిన నివేదికను గురువారం విడుదల చేశాయి. 'ది వైర్' పోర్టల్ వ్యవస్థాపక సంపాదకుడు సిద్ధార్థ వరదరాజన్, 'ది ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' (ఒసిసిఆర్‌పి)కి చెందిన ఆనంద్ మంగ్నాలేలకు చెందిన ఐఫోన్లలో అక్టోబర్‌లో స్పైవేర్‌ను అమర్చారని, ఇందుకోసం గుర్తు తెలియని ప్రభుత్వ సంస్థను వాడుకున్నారని ఆమ్నెస్టీ తెలిపింది. ఇజ్రాయిల్‌లో రూపుదిద్దుకున్న పెగాసస్‌ను వరదరాజన్‌కు వ్యతిరేకంగా ఉపయోగించడం ఇది రెండోసారి. 2021లో సైతం పలువురు పాత్రికేయులతో పాటు వరదరాజన్‌పైనా ప్రభుత్వం నిఘా పెట్టి, ఆయన ఫోన్‌లో పెగాసస్ స్పైవేర్‌ను అమర్చింది. ప్రధాని మోడీకి సన్నిహితుడైన అదానీ వ్యాపార కార్యకలాపాలపై పరిశోధన జరుపుతున్నందునే మంగ్నాలేని లక్ష్యంగా చేసుకున్నారని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలిపింది.

ఆమ్నెస్టీ ఏం చెప్పింది?

ఆగస్ట్ 23న అదానీకి ఒసిసిఆర్‌పి ఒక ఈ-మెయిల్ పంపింది. భారతీయ

మిగతా5లో

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా విజయవాడలో ఐద్వా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న పుణ్యవతి

సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ ముఖ్యమంత్రికి రాసిన పోస్టుకార్డులను తపాలపెట్టెలో వేస్తున్న అంగన్‌వాడీలు

వేతనాల బాధను వేదనతో రాస్తున్నాం

- సిఎంకు అంగన్‌వాడీల పోస్టుకార్డు ఉద్యమం
- 17వ రోజుకు చేరిన సమ్మె

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే అదనంగా రూ.వెయ్యి పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టుకార్డుపై తమ డిమాండ్లను రాసి సిఎం ఇంటి అడ్రస్‌కు రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు పోస్టు చేశారు. వేతనాల బాధను వేదనతో రాస్తున్నామని అందులో పేర్కొన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం చేపట్టారు.

ఉమ్మడి తిరుపతి జిల్లా పోస్టుబాక్స్‌ల వద్ద క్యూలు కట్టి మరీ ఉత్తరాలను పోస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా సోంపేటలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ సంఘీభావం తెలిపారు. విజయనగరం, గజపతినగరంలో మెడకు చీరలు బిగించుకుని నిరసన తెలిపారు. జామిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అందిస్తూ, అక్కడే పొర్లు దండాలు పెట్టి ఆందోళన చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు, పార్వతీపురంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. నెల్లూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలకు సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ సంఘీభావం తెలిపారు. సమ్మె శిబిరానికి వెళ్తూ మృతి చెందిన వనమ్మ కుటుంబానికి రూ.70వేలు ఆర్థికసాయాన్ని ప్రకటించారు. కర్నూలులో

అనంతపురం జిల్లా ఉరవకొండలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కల్లూరు చెన్నమ్మ సర్కిల్ నుండి వందలాది మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటిని ముట్టడించారు. కొత్తపల్లిలో నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్‌ను అడ్డుకుని తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట బైఠాయించి నిరసన కొనసాగిస్తున్నారు. గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు రాశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన చేపట్టారు. పాలకోడేరులో సమ్మెకు యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి, మొగల్తూరులో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. వీరవాసరంలో సమ్మె శిబిరం టెంట్లను గురువారం రాత్రి కూలదోశారని, కారకులపై చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీలు పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఏలూరు జిల్లా కలిదిండిలో మోకాళ్లపై నిలబడి, చెవులు, కళ్లు మూసుకుని వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉంగుటూరులో వినూత్నంగా 'అంతన్నడు.. ఇంతన్నాడో జగనన్న నట్టేటా ముంచేశాడో' అంటూ పేరడీ పాటలు, భజన చేస్తూ నిరసన తెలిపారు. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయం నుంచి నెహ్రూ చౌక్ మీదుగా ఆర్‌డిఒ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ బైఠాయించారు. సబ్బవరంలో 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను తెలియజేశారు. అల్లూరి జిల్లా చింతూరు మండల పర్యటనకు వచ్చిన రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మిని చింతూరులో అడ్డుకున్నారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఉమ్మడి కృష్ణా, ప్రకాశం జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి నిరసన తెలిపారు.

టెంట్ లేకుండానే బైఠాయింపు

టెంట్ లేకుండానే విజయవాడలో అంగన్‌వాడీలు ఆందోళన చేశారు. ఎంఎల్ఏల ఇంటిముట్టడి సందర్భంగా బుధవారం పోలీసులు అంగన్‌వాడీలపై విరుచుకుపడి రెండు వారాలుగా ఉన్న టెంట్‌ను కూల్చివేసిన సంగతి తెలిసిందే. పోలీసుల ఈ చర్యకు నిరసన తెలియచేస్తూ గురువారం టెంట్ లేకుండానే ఆందోళన ప్రారంభించారు. ప్రదర్శనగా ధర్నా చౌక్ వద్దకు వచ్చిన అంగన్‌వాడీలు అలాగే కూర్చుండిపోయారు. పోలీసుల చర్యకు నిరసనగా నినాదాలు చేశారు. దీంతో జోక్యం చేసుకున్న పోలీస్ అధికారులు సంఘ నాయకులతో చర్చలు జరిపారు. టెంట్ వేసుకోవడానికి అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. అయినా, అంగన్‌వాడీలు నిరసన కొనసాగిస్తుండటంతో వారే దగ్గరుండి టెంట్ వేయించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

కొబ్బరికి రూ.15 వేలు మద్దతు ధర ప్రకటించాలి

- కొబ్బరి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

2024 సీజన్‌కు సంబంధించి కొబ్బరి కనీస మద్దతు ధరను రూ.15 వేలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కె శ్రీనివాస్, కో-కన్వీనర్ బత్తిని లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించిన ధర ఏ మాత్రం సరిపోదన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్వింటాల్ మిల్లింగ్ కొబ్బరి రూ.300, బంతి కొబ్బరికి రూ.250 పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

అది కేవలం కంటి తుడుపు చర్య మాత్రమేనన్నారు. మద్దతు ధర కోసం ఆందోళన చేస్తున్నా కొబ్బరి రైతుల గోడును కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. కొబ్బరి రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని, విదేశాల నుండి కొబ్బరి ఉత్పత్తుల దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల దేశీయంగా కొబ్బరి రైతులకు కనీస ధరలు రావడం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం మూడో స్థానంలో ఉండగా, దేశంలో ఆంధ్రప్రదేశ్ 4వ స్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక్కో కొబ్బరికాయ రైతులకు రూ.8 నుంచి రూ.10 మాత్రమే ధర వస్తుందన్నారు. చెట్ల నుండి కొబ్బరికాయలు కోసి గుట్టగా పోయడానికి ఒక్కో కాయకు రైతుకు రూ.3లకు పైగా ఖర్చవుతుందన్నారు. రైతుకు కాయకు రూ.5 మించి ధర రావడం లేదన్నారు. ఎకరా సాగు చేసేందుకు పెట్టుబడి రూ.40 వేలు అవుతుందన్నారు.

ఎపిఎన్‌హెచ్ఎం జెఎసి డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎన్‌హెచ్ఎం జెఎసి 2024 డైరీ, కేలండరును ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనరు జె నివాస్ తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సెంటర్ల రాష్ట్ర నోడల్ ఆఫీసర్ విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టరు రమేష్ కుమార్, ఎపిఎన్‌హెచ్ఎం జెఎసి గౌరవ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, ఛైర్మన్ డి దయామణి, ప్రధాన కార్యదర్శి రవీరా జ్యోతి, జెఎసి నాయకులు కరుణాకర్, ప్రదీప్, రత్నరాజు, శ్రీధర్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలు, భిక్షాటనలతో నిరసనల హోరు

- సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె
- ఉద్యోగ భద్రత కల్పించాలి : వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

చెవిలో పూలు, మోకాళ్లపై నిలబడి, భిక్షాటన చేస్తూ మున్సిపల్ కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనను ఉధృతం చేశారు. నగరపాలక, పురపాలక కార్యాలయాల ఎదుట మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరింది. కార్మికుల సమ్మెతో చెత్తా చెదారం పేరుకుపోయింది. మున్సిపల్ అధికారులు ఆర్‌టిసి డ్రైవర్లతో చెత్త వాహనాలు నడిపేందుకు యత్నించగా కార్మికులు అడ్డుకున్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ధర్నా చౌక్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. సమ్మె ప్రారంభానికి ముందు నగరంలోని ప్రెస్‌క్లబ్ సెంటర్ నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతపురం కార్పొరేషన్ వద్ద రోడ్డుపై బైఠాయించి భిక్షాటన చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి, విశాఖ జిల్లాలో ర్యాలీ, మానవహారం, వంటావార్పుతో నిరసన తెలిపారు. ఆర్‌టిసి కార్మికులతో చెత్త వాహనాలను బయటకు తీసేందుకు మున్సిపల్ అధికారులు యత్నించగా మధురవాడ జోన్ కార్మికులు అడ్డుకున్నారు.

నెల్లూరులో చెవిలో పూలు పెట్టుకుని నిరసన ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

జివిఎంసి జోన్ 4 సూయజ్‌ఫామ్ వద్ద పచ్చని కొమ్మలను మేస్తూ నిరసన తెలిపారు. అనకాపల్లిలో జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద మోకాళ్ల మీద కూర్చుని నిరసన తెలిపారు. శ్రీకాకుళంలో ఆర్‌టిసి డ్రైవర్లతో వాహనాలను బయటకు తీసేందుకు నగరపాలక సంస్థ అధికారులు ప్రయత్నించగా కార్మికులు అడ్డుకున్నారు. ఏలూరులో తాత్కాలిక డ్రైవర్లతో వాహనాలను తీసేందుకు మున్సిపల్ కమిషనర్ ప్రయత్నించగా కార్మికులు అడ్డుకున్నారు. తమ కుటుంబాలతోపాటు గేటు వద్ద బైఠాయిస్తామని, తమ మీద నుంచి వాహనాలను తీసుకెళ్లాలని కార్మికులు చెప్పడంతో కమిషనర్ అక్కడ నుండి వెళ్లిపోయారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తణుకులో మోకాళ్లపై నిలబడి, తాడేపల్లిగూడెంలో చెవిలో పూలు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. గుంటూరు, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసనలు తెలిపారు. నెల్లూరులోని వైఎంసిఎ గ్రౌండ్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కర్నూలు, కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో నిరసనలు కొనసాగాయి.

నెల్లూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విఆర్ఎలు

కనీస వేతనమివ్వండి

- రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎల కలెక్టరేట్ల ముట్టడి

ప్రజాశక్తి-యంత్రాంగం

కనీస వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలన్న హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో విఆర్ఎలు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడించారు. డిఎ రికవరీ జిఒ రద్దు చేయాలని, రికవరీ డిఎను విఆర్ఎల ఖాతాలో జమచేయాలని, వేతనాలు రూ.26 వేలకు పెంచాలని, నామినీలుగా పని చేస్తున్న వారిని విఆర్ఎలుగా నియమించాలని డిమాండ్ చేశారు. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నాలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరావు, అధ్యక్షులు ఎ.సత్యం మాట్లాడుతూ విఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా, వంటా వార్పు నిర్వహించారు. అల్లూరి జిల్లా పాడేరులో తహశీల్దార్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన విఆర్ఎలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గేటు ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో కొద్ది మందిని అనుమతించడంతో కలెక్టర్‌కు సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, వైఎస్ఆర్ కడప, కర్నూలు, అనంతపురం, కృష్ణా, నెల్లూరు, తిరుపతి, తూర్పుగోదావరి జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాలను అధికారులను అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కాకినాడలో ఎస్ఎస్ఎ సమ్మె శిబిరం వద్ద మాట్లడుతున్న నర్సింగరావు

వంటావార్పుతో ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన

- తొమ్మిదవ రోజుకు చేరుకున్న సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మె గురువారం కొనసాగింది. వంటావార్పు, మానవహారం, నోటికి రిబ్బన్లు కట్టుకొని, భిక్షాటన చేస్తూ వివిధ రూపాల్లో ఉద్యోగులు నిరసన తెలిపారు. విద్యాశాఖలో కీలకపాత్ర వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని విమర్శించారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం డిఇఒ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. కాకినాడలో సమ్మె శిబిరం వద్ద వంటా వార్పు నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మద్దతు తెలిపి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో సర్వశిక్ష ఉద్యోగుల కడుపుకాలి సమ్మెలోకి వచ్చారని తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం ఎదురు రోడ్డుపై రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సందర్శించి మద్దతు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో దీక్షా శిబిరాన్ని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర, అనంతగిరి జడ్‌పిటిసి దీసరి గంగరాజు, ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ రఘువర్మ సందర్శించి మద్దతు ప్రకటించారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద వంటా వార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి రాష్ట్ర అధ్యక్షులు బి కాంతారావు మద్దతు తెలిపారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలోని చర్చి సెంటర్‌లో ఉద్యోగులకు అధికారులు జారీ చేసిన షోకాజ్ నోటీసులను దగ్ధం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో వంటావార్పు చేసి నిరసన తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మద్దతు తెలిపి మాట్లాడారు. ఆందోళనకారులకు రూ.30 వేలు విరాళం అందించారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద వంటావార్పు చేసి నిరసన తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఛార్జిమెమోలను దగ్ధంచేసి నిరసన తెలిపారు. సత్యసాయి జిల్లా పరిధిలోని కొత్తచెరువు డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, డిఇఒ మీనాక్షికి వినిపత్రం అందజేశారు. కర్నూలు ధర్నా చౌక్‌లో, నంద్యాలలో నోటికి రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మె నోటీసులను దగ్ధం చేశారు.

ఉమ్మడి చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు, గంటూరు, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో నిరసనలు కొనసాగాయి.

పనులు జరిగే చోట నిరసన తెలుపుతున్న గిరిజనులు

హైడ్రో పవర్‌ప్లాంట్ పనుల అడ్డగింత

ప్రజాశక్తి-దేవరపల్లి (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీలోని బలిపురం సమీపం నుంచి వీలుపర్తి పంచాయతీ మారికకొండ వరకు అదాని కంపెనీ తలపెట్టిన హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను గురువారం గిరిజనులు అడ్డుకున్నారు. పనులు జరుగుతున్న ప్రాంతానికి వందలాది మంది గిరిజనులు చేరుకుని నిరసన తెలిపారు. దీంతో పనులు చేసే కార్మికులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. గిరిజనులకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి దోర మాట్లాడుతూ.. హైడ్రో పవర్ ప్లాంట్ పనుల కోసం కోల్‌కతాకు చెందిన కొంత మంది కాంట్రాక్టర్లు యంత్రాల ద్వారా సాయల్ పరీక్షలు చేస్తున్నారని, స్థానికంగా ఎవరికీ తెలియకుండా పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. గతంలో రైవాడ ప్రాజెక్టుపై హైడ్రో పవర్ ప్లాంట్ చేపట్టేందుకు కేబినెట్ అమోదం పొందినట్లు వచ్చిన వార్తలు ఇప్పుడు నిజమయ్యాయని తెలిపారు. ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తయితే చింతలపూడి పంచాయతీ గిరిజనులకు, రైవాడ ఆయకట్టు రైతులకు, విశాఖ తాగునీటి అవసరాలకు తీవ్ర ప్రమాదం వాటిళ్లుతుందని చెప్పారు. పర్యావరణానికి ప్రమాదం కలుగుతుందని తెలిపారు. వెంటనే పనులు నిలుపుదల చేసి యంత్రాలను తీసుకెళ్లాలని, లేకుంటే పనులు జరుగుతున్న ప్రాంతంలో వంటావార్పు చేపట్టి ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు తుమ్మిడి అప్పలరాజుదొర, చింతలపూడి, తామరబ్బ పంచాయతీలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్ట సవరణపై పిల్

ప్రజాశక్తి-అమరావతి

ఎపి భూ యాజమాన్య హక్కు చట్టంలో సవరణ చేయడాన్ని సవాల్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) ఎపి అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎపి భూ యాజమాన్య హక్కు చట్టం (ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022)కు చట్టబద్ధత లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందులో చీఫ్ సెక్రటరీ, రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జిఎడి ముఖ్య కార్యదర్శి, లా సెక్రటరీలను ప్రతివాదులుగా చేశారు.

'ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం (ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022)లోని కొన్ని నిబంధనలను రద్దు చేయాలి. భూ యాజమాన్య హక్కు చట్టం భారతీయ వారసత్వ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉంది. 21, 246, 300ఏ అధికరణాలకు విరుద్ధం. రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను కాలరాసేలా భూ యాజమాన్య చట్టంలోని 10, 13, 14, 15, 25, 34, 46 సెక్షన్లు ఉన్నాయి. ప్రాథమిక హక్కులు, ముఖ్యంగా ఆస్తి హక్కును హరించేదిగా ఉన్నాయి. సెక్షన్ 10 ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్ఒ)కి అధికారాలు కల్పించడం అన్యాయం. ఆస్తి వివరాల్ని వివాదాల రిజిస్ట్రర్లో నమోదు చేస్తే దానిని అమ్మేందుకు వీలుండదు. ప్రభుత్వ నిర్ణయం కోర్టుల అధికారాలను లాక్కునేలా ఉన్నాయి. కోర్టుల అధికారాలను రెవెన్యూ అధికారుల చేతుల్లో పెట్టడమే అవుతుంది. సెక్షన్ 13 ప్రకారం.. రికార్డ్ ఆఫ్ టైటిల్స్ ఓసారి యజమాని పేరు నమోదు చేశాక.. 2 ఏళ్లలోపు ఎవరూ అభ్యంతరం చెప్పకపోతే ఆ యజమానే హక్కుదారుడుగా మారిపోవడం దారుణమైన విషయం. భూ యాజమాన్య చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం మృతుల వారసులకు వారసత్వ ధ్రువపత్రాన్ని మంజూరు చేసే అధికారం రెవెన్యూ అధికారులకు కల్పించడం భారతీయ వారసత్వ చట్టంలోని సెక్షన్ 371కి విరుద్ధం. ఆ 371 ప్రకారం జిల్లా జడ్జి మాత్రమే వారసత్వ ధ్రువపత్రం ఇవ్వాలి. సెక్షన్ 38 ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ల్యాండ్ టైటిలింగ్ అప్పీలేట్ ఆఫీసర్లకు కల్పించిన భూ వివాదాల పరిష్కారం, రికార్డుల్లో వివరాల నమోదు తదితర వ్యవహారాలను సివిల్ కోర్టుల్లో విచారణలు చేయకుండా నిషేధం విధింపు చట్ట వ్యతిరేకం. దీనివల్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు.. ఆస్తి వివాదాల దావాలను వెనక్కి పంపేస్తున్నారు. ప్రభుత్వం చేసిన భూ యాజమాన్య హక్కు చట్టంలో సవరణలు రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించాలి' అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

- ఎన్ఇపిని రద్దు చేసి శాస్త్రీయ విద్యను ప్రవేపెట్టాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలకు ఆమోదం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి శాస్త్రీయ విద్యను ప్రవేశపెట్టాలని ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. శాంతి, స్వాతంత్ర్యం కోసం పోరాడిన అద్భుతమైన పోరాట శ్రేణిని వారసత్వంగా పొందుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలు నాశనం చేస్తున్న సామ్రాజ్యవాద శక్తుల దురాశకు వ్యతిరేకంగా శాంతి కోసం పోరాడాలని తీర్మానం చేశారు. విద్యలో ప్రత్యామ్నాయ కేరళ విద్యా నమూనాను సమర్థించుకుందామని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన హామీలను అమలు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలని, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని, విద్యార్థినులపై దాడులు, అత్యాచారాలను అరికట్టాలని, నిర్భయ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, పరిశోధక విద్యార్థులకు నాన్ నెట్ ఫెలోషిప్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఎయిడెడ్ విద్యాసంస్థలను కొనసాగించాలి. 35, 42, 50,51, 19 జిఒలను రద్దు చేయాలని, జిఒ 77ను రద్దు చేయాలని, మెడికల్ కళాశాలల్లో 108, 107 జిఒలను రద్దు చేయాలని, కన్వీనర్ కోటాలోనే అన్ని సీట్లు భర్తీ చేయాలని, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, గిరిజన విద్యాసంస్థల్లో విద్యార్థి,ప్రజా సంఘాల ప్రవేశాన్ని నిలిపివేస్తూ తీసుకొచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, కరువు ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజుల మినహాయింపునివ్వాలని, హానర్స్ డిగ్రీ విధానాన్ని రద్దు చేయాలి. ఇంటెన్సివ్‌ను పరీక్షలకు ముడి పెట్టకుండా, కోర్సుకు తగ్గ ఇంటెన్సివ్ ఇవ్వాలని, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలని తీర్మానాలు చేశారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీ, ట్రైబల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించి నిర్మాణం వేగవంతం చేయాలని, నూతనంగా ఏర్పడిన జిల్లాలకు యూనివర్సిటీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని, కామన్ పీజీ సెట్ రద్దు చేయాలి. యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి కాపాడాలని, అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, డిగ్రీ అడ్మిషన్లలో ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలి. 30 శాతం సీట్లు మేనేజ్‌మెంట్ కోటాను రద్దు చేయాలని, విద్యార్థులకు ఉచితంగా న్యాప్కిన్, శానిటరీ ఫ్యాడ్స్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలకు ఎటువంటి షరతులు లేకుండా అర్హులందరికీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని, పెంచిన బస్సు ఛార్జీలు తగ్గించాలి. బడి బస్సులు నడపాలని, అంగన్‌వాడీల సమ్మె, మున్సిపల్ వర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపేందుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

ప్రజాప్రతినిధులపై కేసుల విచారణకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తాం : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ప్రజాప్రతినిధులపై నమోదైన కేసుల సత్వర విచారణకు తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ కేసులను విచారించే విజయవాడలోని ప్రత్యేక కోర్టుకు మార్గదర్శకాలు జారీ చేస్తామంది. ఈ మేరకు జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. ప్రజాప్రతినిధులపై మొత్తం 78 కేసులు విచారణలో ఉన్నాయని ఎంపి, ఎమ్మెల్యేలపై కేసులను విచారించే విజయవాడలోని ప్రత్యేక కోర్టు.. హైకోర్టుకు నివేదిక అందజేసింది. విచారణలోని కేసుల్లో సత్వర తీర్పులు వెలువరించేందుకు ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు చెప్పింది. ఆయా కేసుల్లో కొందరు హైకోర్టు నుంచి స్టే పొందిన వాటిని తొలగింపునకు కూడా తగిన చర్యలు తీసుకుంటామంది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాలు భేష్ !

ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభలో మాట్లాడుతున్న విసి ప్రసాద్ రాజు

- జెఎన్‌టియుకె విసి జివిఆర్ ప్రసాద్‌రాజు

ప్రజాశక్తి - కాకినాడ

ఎస్‌ఎఫ్‌ఐ చేసే పోరాటాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటాయని అందువల్ల ఎస్‌ఎఫ్‌ఐ అనేసరికి తాను ఉత్తేజితమవుతానని జెఎన్‌టియుకె విసి, ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాద్‌రాజు తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరుగుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ రెండో రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆలోచన విధానం ద్వారా రాష్ట్రానికి మంచి జరుగుతుందని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ కేవలం విద్యకు సంబంధించిన సమస్యలపైనే కాకుండా ప్రజా సమస్యలపై కూడా పోరాడుతూ ప్రజల అభిమానాన్ని చూరగొందన్నారు. జెఎన్‌టియుకె పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాణ్యత, అప్‌డేషన్‌తో కూడిన విద్యను అందించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. విసి వెంట జెఎన్‌టియుకె స్పోర్ట్స్ డైరెక్టర్ శ్యామ్ ఉన్నారు. అనంతరం విసి ప్రసాద్‌రాజు, స్పోర్ట్స్ డైరెక్టర్ శ్యామ్‌లకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు జ్ఞాపికలు అందించి సత్కరించారు.

ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేయాలి

- ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - కాకినాడ

ఎస్‌ఎఫ్‌ఐలోకి కొత్తగా వచ్చినవారు పాత నడవడికను, పద్ధతులను మార్చుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు సూచించారు. కాకినాడలోని అంబేద్కర్ భవన్‌లో జరుగుతున్న 24వ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ రెండో రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది చాలామంది విద్యార్థులు నూతనంగా ఎస్‌ఎఫ్‌ఐలోకి రావడం అభినందనీయమన్నారు. వారు గత వ్యక్తిగత నడవడిక, పద్ధతులను పూర్తి స్థాయిలో మార్చుకొని విద్యా సమస్యలు, విద్యార్థుల సమస్యలు, సమాజంలో జరిగే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేయగలిగే పోరాట పటిమను అలవాటు చేసుకోవాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐలో ఉండే వారి జీవితం, అలవాట్లు నడవడిక అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని ఆయన సూచించారు.

సభలో మాట్లాడుతున్న ఐ.వెంకటేశ్వరరావు

విద్యారంగంలో వినాశకర పరిణామాలు

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభల్లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సభలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

విద్యారంగంలో వినాశకర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని, ఇది రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యకు మరింత ప్రమాదకరమని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథిగా లక్ష్మణరావు హాజరై మాట్లాడారు. విద్య, ఆరోగ్య రంగాలపై ఆర్థిక సంస్కరణల ప్రభావం పడిందని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనే విద్య కొనసాగాలని కొఠారి కమిషన్ సూచించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా బిజెపి ప్రభుత్వం ఎన్ఇపి- 2020 ప్రకటించి అమలు చేస్తుండడం శోచనీయమన్నారు. బిఇడి పూర్తి చేసిన సుమారు నాలుగు లక్షల మంది అభ్యర్థులు డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ వంటి విద్యార్థి సంఘాల పోరాటం ఫలితంగా రాష్ట్రంలో 50 కాలేజీలు అన్ ఎయిడెడ్ కాకుండా ఉన్నాయని వివరించారు. విద్యారంగ పరిరక్షణకు భవిష్యత్తులో ఎస్‌ఎఫ్‌ఐ చేయబోయే ఉద్యమాలకు పిడిఎఫ్‌గా తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

పోరాటాలు... విజయాలు

- జిల్లాల వారీ చర్చల్లో అనుభవాలు

రంగాల వారీ చర్చల్లో పాల్గొన్న విద్యార్థి నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా రెండోరోజు గురువారం ఆయా జిల్లాలకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడారు. ఈ సందర్భంగా గుంటూరు నుంచి నవిత మాట్లాడుతూ... ఎస్‌ఎఫ్‌ఐ పోరాటం ఫలితంగా ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు తగ్గించారన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఉద్యమంలో మరింత మెరుగుపడడానికి సంఘంలో ఉన్నవారికి మూడుసార్లు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. స్టడీ సర్కిల్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు.

- అనంతపురం జిల్లాకు చెందిన నరేంద్ర, వంశీ, పవిత్ర మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సుమారు రెండువేల మందితో అనంతపురం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించామన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గంలో ఉన్న విద్యార్థుల కోసం సమయానికి అనుకూలంగా బడి బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళన చేయగా అధికారులు బస్సులను ఏర్పాటు చేశారన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన గోపి నాయుడు, యమునా మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఇచ్చిన అన్ని పిలుపులను సక్రమంగా అమలు చేసి విద్యారంగ సమస్యలపై ధర్నాలు చేపట్టామన్నారు. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాల్లో కేంద్రీకరించి పనిచేయడం వల్ల అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు.
- కర్నూలు జిల్లా నుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కర్నూలు కేంద్రంలో ఉన్న కెవిఆర్ కళాశాలకు హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమాలు చేసి సమస్యను పరిష్కరించుకోగలిగామన్నారు. ఆదోని పట్టణంలో నిర్వహించిన ఉచిత ఎంసెట్ కోచింగ్‌కు పెద్ద ఎత్తున స్పందన వచ్చిందన్నారు.
- అల్లూరి జిల్లా నుంచి చిన్నారావు మాట్లాడుతూ.. జిఒ 3 అమలు చేయాలని 42 రోజులుగా దీక్షలు చేశామన్నారు. ఏజెన్సీలో విద్యార్థుల మరణాలను అరికట్టాలని, స్పెషల్ డిఎస్‌సి ద్వారా పోస్టులను భర్తీ చేయాలని, డిగ్రీ, ఇంటర్ ఫీజులు తగ్గించాలని, హాస్టళ్లలో మెనూ సక్రమంగా అమలు చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించమన్నారు. పాడేరు నుంచి బంగారు చిట్టి మాట్లాడుతూ.. ప్రైవేటు కళాశాలలు నియమ నిబంధనలను పాటించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా చేయగా కొన్ని ప్రయివేటు కళాశాలలకు అధికారులు రూ.మూడు లక్షలు జరిమానా విధించారని తెలిపారు.
- చిత్తూరు జిల్లా నుంచి వినోద్ మాట్లాడుతూ.. ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాలు ఫలితంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు నియంత్రణ కోసం పోరాటాలు జరపగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు.
- విశాఖపట్నం జిల్లా నుంచి పల్లవి మాట్లాడుతూ.. పబ్లిక్ హాలిడేస్‌లో తరగతులు నిర్వహిస్తున్న ప్రయివేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేయగా అధికారులు స్పందించి వాటిని నిలుపుదలు చేయించారన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం దశలవారీగా ఉద్యమాలు చేశామని తెలిపారు.

రంగాలవారి చర్చల ప్రజెంటేషన్

రంగాల వారీ చర్చల్లో భాగంగా విద్యార్థినిల రంగం నుంచి ప్రతినిధులు మాట్లాడుతూ.. సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా హాస్టల్స్‌లో సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. రెజ్లర్లపై జరిగిన దాడులపై వారి ఉద్యమానికి మద్దతుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మణిపూర్ మారణహోమంపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. మలాలా డే సందర్భంగా సెమినార్లు, సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. శానిటరీ ప్యాడ్స్ ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టి కలెక్టర్లకు వినతి పత్రాలు అందించామన్నారు.

- సంక్షేమ హాస్టళ్ల రంగంపై ప్రతినిధులు మాట్లాడుతూ.. ఎస్‌ఎఫ్‌ఐగా వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అనేక ఆందోళనలు నిర్వహించి కొన్ని సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించుకోగలిగామన్నారు.
- సాంస్కృతిక రంగానికి సంబంధించి ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో సాంస్కృతిక రంగంలో కమిటీలను ఏర్పాటు చేసి కళారంగానికి సంబంధించి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో రంగానికి సంబంధించి సాగర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 37 ఫేస్‌బుక్ పేజీలను, 47 ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను, 1,200 వాట్సాప్ గ్రూపులను, నాలుగు యూట్యూబ్ ఛానళ్లు, నాలుగు ట్విట్టర్ ఖాతాలను నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తంగా సుమారు రెండు లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారన్నారు.

స్థానిక సమస్యలపై పోరాడాలి

- నేతల సౌహార్ధ సందేశాలు

నరసింగరావు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, బేబిరాణి, శివారెడ్డి, హరిబాబు, ప్రసాద్, సిహెచ్.రమణి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభ సందర్భంగా సోదర విద్యార్థి సంఘాలతో పాటు వివిధ ప్రజాసంఘాల నేతలు సందేశాలు ఇచ్చారు.

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ.. నాటి విశాఖ ఉక్కు ఉద్యమం నుంచి నేడు మళ్లీ విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం కార్మికులతో పాటుగా విద్యార్థులు కూడా పోరాటాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో సిఐటియు కూడా నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తుందన్నారు. • ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యారంగంలో కాషాయీకరణను ప్రవేశపెట్టి ప్రజలను మూడు వేల సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రయత్నం చేస్తోందన్నారు. • కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న విధానాల వలన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. • ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, హక్కులు సాధన కోసం రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలు చేయాలని, ఈ మహాసభల్లో సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని వామపక్ష విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. • ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు, రైతులు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.
- ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి మాట్లాడుతూ..అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు ఇస్తూ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ తీర్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. • ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి మాట్లాడుతూ.. సామాజిక సమస్యల పరిష్కారానికి విద్యార్థులు, మహిళలు కలిసి పోరాడాలని కోరారు. • జెవివి రాష్ట్ర నాయకులు కెఎంఎంఆర్.ప్రసాద్ మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథం వైపు విద్యార్థులు ఆలోచించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

30న 'ప్రపంచీకరణ- ఉపాధి'పై జాతీయ సెమినార్

- ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్‌పట్నాయక్ హాజరు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

సిఐటియు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన నండూరు ప్రసాదరావు స్మారకోపన్యాసంలో భాగంగా "ప్రపంచీకరణ-ఉపాధి" అంశంపై శనివారం ఉదయం 10 గంటలలకు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సెమినార్‌కు జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ ప్రొఫెసర్, ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్‌పట్నాయక్ ముఖ్య వక్తగా హాజరవుతారని తెలిపారు. ఆయనతోపాటు సిఐటియు అఖిల భారత కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సెమినార్‌లో వివిధ ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పని చేస్తున్న 700 మంది కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరారు.


టిటిడి ఉద్యోగులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఛైర్మన్, ఈవో

టిటిడి ఉద్యోగులకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

ఉద్యోగుల సంక్షేమం, ధార్మిక ప్రచారంలో వెనుకడుగు వేసేది లేదని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఎన్ని విమర్శలు ఎదురైనా కార్మికులకు, ఉద్యోగులకు మేలు చేయడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మొదటి విడతగా 3518 మంది టిటిడి ఉద్యోగులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం గురువారం తిరుపతి మహతి ఆడిటోరియంలో వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తే చట్టప్రకారం ఇబ్బందులు ఎదురవుతాయనే కారణంతో నామమాత్రపు ధరతో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. ఏర్పేడు మండలం పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టిటిడికి ఇవ్వడంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఇందుకోసం ధర్మకర్తల మండలి సమావేశంలో 87 కోట్ల రూపాయలు మంజూరు చేయించడంలో ఇఒ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఉద్యోగులతో తమకున్న బంధాన్ని విడదీయలేరని కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా వైసిపిలో ముసలం

- కదిరిలో 16 మంది కౌన్సిలర్ల రాజీనామాలు

ప్రజాశక్తి-కదిరి అర్బన్

రాజీనామా లేఖలను మీడియాకు చూపుతున్న కౌన్సిలర్లు

శ్రీ సత్యసాయి జిల్లా అధికార పార్టీలో టికెట్ కేటాయింపు వ్యవహారం చిచ్చురాజేసింది. సిట్టింగ్‌లకు కాకుండా ఇతరులకు టికెట్టు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ నేతలు రాజీనామాలు చేశారు. కదిరి నియోజకవర్గానికి సంబంధించి 2024 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి కాకుండా మరొక వ్యక్తికి టికెట్టు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కదిరి మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు గురువారం వారి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కదిరిలో అసమ్మతి నాయకులు రాజీనామా లేఖలను మీడియా ఎదుట చూపించారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి మద్దతుగా 16 మంది కౌన్సిలర్లు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు రాజీనామా చేసినట్లు కౌన్సిలర్ నూరుల్లా ఖాసీంవలి, సాయి ప్రణీత్‌రెడ్డిలు తెలిపారు.

పెనుకొండలో శంకర్‌నారాయణకే టికెట్టు ఇవ్వాలి

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే శంకరనారాయణకు కాకుండా మంత్రి ఉష శ్రీచరణ్‌కు టికెట్టు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని పెనుకొండ, సోమందేపల్లి, గోరంట్ల మండలాల్లో వైసిపి నాయకులు నిరసన తెలిపారు.

బహిరంగ ప్రకటన

ICICI Home Finance | రిజిష్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి-400051

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059

బ్రాంచ్ చిరునామా: సుప్రియా టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	బత్తిని శివాజి (రుణగ్రహీత), బత్తిని భాగ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత), బత్తిని గాయత్రి (సహ-రుణగ్రహీత), డోర్ నెం.8-13-71/సి, 11వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522001. LHGTR00001400795.	డోర్ నెం.8-13-71/సి, 11వ లైన్, నెహ్రూ నగర్, వీవర్స్ కాలనీ, న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ దగ్గర, గుంటూరు, డోర్‌నెం. 417/ఏ1, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. సరిహద్దులు: ఉత్తరం: ఎస్ వెంకట దుర్గ భవాని ఆస్తి 13 3-48-00, దక్షిణం: మున్సిపల్ రోడ్డు 24-9, తూర్పు: బి షెడ్యూలు ఆస్తి 48.0, పడమర: కె. సుబ్బ లక్ష్మీ ఆస్తి 48 0.	16-12-2023 Rs. 30,02,789/-	09/12/2023
2.	బత్తిని శివాజి (రుణగ్రహీత), బత్తిని భాగ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత), బత్తిని గాయత్రి (సహ-రుణగ్రహీత), డోర్ నెం.8-13-71/సి, 11వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522001. LHGTR00001421526 .	డోర్ నెం.8-13-71/సి, 11వ లైన్, నెహ్రూ నగర్, వీవర్స్ కాలనీ, న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ దగ్గర, గుంటూరు, డోర్‌నెం. 417/ఏ1, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. సరిహద్దులు: ఉత్తరం: ఎస్ వెంకట దుర్గ భవాని ఆస్తి 13 3-48-00, దక్షిణం: మున్సిపల్ రోడ్డు 24-9, తూర్పు: బి షెడ్యూలు ఆస్తి 48.0, పడమర: కె. సుబ్బలక్ష్మీ ఆస్తి 48 0.	16-12-2023 Rs. 1,20,228.82/-	09/12/2023

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: డిసెంబర్ 29, 2023
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమన్నహల్లి హుసూర్, మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	వెంకట గురురాజ్ తన్నీరు/ తన్నీరు సామ్రాజ్యం/ ఫ్లాట్ నెం.301, శ్రీనివాస్ రెసిడెన్సీ, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, హెచ్‌పి పెట్రోల్ పంప్ ఎదురుగా, గుంటూరు-522034/ LBGTR00006070004/ LBGTR00006073031	ఆస్తి యొక్క షెడ్యూలు: గుంటూరు జిల్లా, కొరిటేపాడు ఉప జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ, గోరంట్ల గ్రామం, వార్డు-బ్లాక్ నెం.0-1, ఇంటి నెం.1-132, ఫ్లాట్ నెం.24, సర్వే నెం.445, న్యూ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో కలిపి మరియు టౌన్ సర్వే నెంబరు కారులోగల 110చ.గ.ల విస్తీర్ణపు డోర్ నెం.1-132 ఆధారంగా మున్సిపల్ నెం.గల నివాసిత ఆస్తి మొత్తం భాగం, 1-83 సెంట్ల మింజుమలె, 0-21 సెంట్ల స్థలం అనునవి ప్లాన్ దాఖల ప్లాట్స్‌లోకి విభజించబడినది దర్మిలా నెం.24, విస్తీర్ణం 291-1/2 చదరపు మీటర్లు (ఆవరణ యొక్క ఈ లిమిట్స్ మధ్య 110చ.గ.లు లేదా 91.97 చ.మీ.ల విస్తీర్ణపు ఏరియా, ఆర్‌సిసి పాటియో హౌస్, ది యార్డు, టింబర్, రూఫ్, డోర్స్, షట్టర్స్, ఎలక్ట్రిక్ ఫిట్టింగులు, బోర్, మోటర్ మొ॥నవి అన్ని ఈస్‌మెంట్ హక్కులతో అమ్మకం కొరకు ఆఫర్ చేయబడినది మరియు సరిహద్దులు దిగువ విధంగా కలవు: పూర్తి ప్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: అరిగెల చిన్న వెంకటేశ్వర రావు, శేషాద్రి భూలక్ష్మి యొక్క సరిహద్దు లిమిట్స్, 49-6అ.లు, దక్షిణం: అరిగెల చిన్న వెంకటేశ్వర రావు యొక్క సరిహద్దు లిమిట్స్, 49-6అ.లు, తూర్పు: వేమ నారాయణ ఆస్తి సరిహద్దు, 20-0అ.లు, పడమర: 20 వెడల్పు రోడ్డు సరిహద్దు.	28.10.2023 Rs. 41,82,670/-	03/08/2023

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: డిసెంబర్ 29, 2023
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance | రిజిష్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కూర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051.

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి, కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.

బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ-520010.

ఏదైతే,
క్రింది సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
ఆ విధంగా రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ పేర్కొన్న ఆస్తిని క్రింద పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు చెల్లింపులుచేయుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ)	బ్రాంచ్ పేరు
1.	సాధు ప్రమోద్ కుమార్ మాథి (రుణగ్రహీత), హేమలత తెనాలి (సహ-రుణగ్రహీత), LHVJW00001292557.	డోర్ నం: 15/237-1ఎ, మచ్చవరం, ఆనందపేట్, ఇంగ్లీష్ చర్చ్ దగ్గర, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. ఆం.ప్ర.-521001. సరిహద్దులు: ఉత్తరం: మట్టి రాజారావు ఆస్తి, దక్షిణం: రోడ్డు, తూర్పు: దాసరి నాగలక్ష్మి ఆస్తి, పడమర: 33అ.ల వెడల్పు రోడ్డు / స్వాధీనతా తేది: 237-డిసెంబర్-23.	29-07-2022 Rs. 58,46,439/-	విజయవాడ-బి

పై పేర్కొనబడి రుణగ్రహీతలు/ హామీదారులు మొత్తాలను చెల్లించుటకు ఇందుమూలంగా ఈ 30 రోజుల నోటీసు ఇవ్వబడుచున్నది, లేనిచో తాకట్టుపెట్టబడిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన తరువాత విక్రయించబడుతుంది.

తేది: డిసెంబర్ 29, 2023
ప్రదేశం: మచిలీపట్నం.

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

ADITYA BIRLA CAPITAL
ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం:- ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
శాఖ చిరునామా:- 3వ అంతస్తు, కానూరు బాపయ్య కన్‌స్ట్రక్షన్స్ అండ్ లీసింగ్ బిల్డింగ్ (కెబిసిఎల్), డో.నం.40-1-52సి, ఆచార్య రంగా నగర్, కెఎఫ్‌సి ప్రక్కన, ఎమ్‌జి రోడ్డు, బెంజిసర్కిల్ వద్ద, విజయవాడ-520010

డిమాండ్ నోటీసు U/S 13(2)

మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు మరియు మీరు ఈ క్రింది ప్రస్తావన రుణ ఒప్పందానికి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత హామీదారుగా నిలిచారు. మీరు చేసిన ఎగవేతదారుల పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (సంక్షిప్త SARFAESI చట్టం) క్రింద మీ రుణ ఖాతా "14.12.2023"న నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్‌గా వర్గీకరించడమైనది. మేము ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మీరు అందించిన చిరునామాకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13)తో చదివిన డిమాండ్ నోటీసు U/S 13/2 ను జారీ చేసాము. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు తిరిగి స్వీకరించబడ్డాయి మరియు అందుకోకపోవడంవలన తిరిగివచ్చినవి. చెప్పిన నోటీసుల యొక్క విషయాలు ఏమిటంటే, మీకు హామీ ఇచ్చిన వివిధ రుణాల చెల్లింపులో మీరు డిఫాల్ట్ అయ్యారు. అందువల్ల, ప్రస్తుత ప్రచురణ SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నిబంధనగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నియమం 3(1) కు నిబంధనల ప్రకారం నోటీసును అందించడం జరిగింది:

క్ర. సం	లోను ఎ/సి/ఖాతా, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు మరియు చిరునామా	అమలుచేయబడిన సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1.	లోన్ ఎకౌంట్ నం.: ABFLVJWLAP0000136621 1.శ్రీ.శ్రీమన్నారాయణన్ తిరుక్కొవల్లూరి, డో.నం.48-12-1, రింగు రోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఆంధ్రా బ్యాంక్ భవనం, రామవరప్పాడు, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఫ్లాట్ నం.304, 3వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, తిరుమల హిల్స్, అస్మన్‌గఢ్, మలక్‌పేట, టిటిడి గుడి వద్ద, హైదరాబాద్-500027....(రుణగ్రహీత) 2. శ్రీమతి. టి. శిరీష, డో.నం.48-12-1, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఆంధ్రా బ్యాంక్ భవనం, రామవరప్పాడు, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఫ్లాట్ నం.304, 3వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, తిరుమల హిల్స్, అస్మన్‌గఢ్, మలక్‌పేట, టిటిడి గుడి వద్ద, హైదరాబాద్-500027 ....(సహ రుణగ్రహీత) 3. మెసెర్స్. శ్రీరికాన్ ఇంజినీర్స్, డో.నం.48-12-1, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఆంధ్రా బ్యాంక్ భవనం, రామవరప్పాడు, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఫ్లాట్ నం.304, 3వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, తిరుమల హిల్స్, అస్మన్‌గఢ్, మలక్‌పేట, టిటిడి గుడి వద్ద, హైదరాబాద్-500027....(సహ రుణగ్రహీత)	కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, పటమట యొక్క ఆర్.ఎస్.నం.25/1, 25/2, 25/3, 25/4, రివైజ్డ్ వార్డు నం.41, పాత మున్సిపల్ వార్డు నం.28సి, ప్లాట్ నం.27, డో.నం.40-9-23 లో మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆస్తి బేరింగ్ అవిభక్త వాటా విస్తీర్ణం 58 చ.గ.లు. (48-49 చ.మీ.లు.) సైట్ మొత్తం విస్తీర్ణం 420 చ.గ.లు. (351-16 చ.మీ.లు.) తో పాటు శంకర సాయి సుధా రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో బేరింగ్ ఫ్లాట్ నం.జిఎఫ్-1 తో ప్లింత్ ఏరియా 1200 చ.అ.లు., కామన్ ఏరియా 300 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా 100 చ.అ.లు. ఉన్న హద్దులు : సైట్ సరిహద్దులు : తూర్పు : కె.పద్మజ ప్లాట్ నం.34, దక్షిణం : యు.వి.సర్వేశ్వరరావు ప్లాట్ నం.26, పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : కారిడార్ మరియు మెట్లకేస్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.	20 డిసెంబర్, 2023	15.12.2023 వరకు రూ. 95,19,713.38/- (తొంభై ఐదు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల పదమూడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) బాకీ ఉన్న అసలు, బకాయిలు (ఆలస్యమైన ఛార్జీలతో సహా) మరియు వడ్డీ.

వడ్డీ మరియు వ్యయంతో సదరు మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది విఫలమైనయెడల రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల యొక్క సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సురక్షితమైన ఆస్తులకు వ్యతిరేకంగా ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ఈ చట్టం యొక్క నిబంధనల ప్రకారం అవసరమైన చర్య తీసుకుంటుంది. ఈ చట్టం ప్రకారం ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు లభించే అధికారాలు (1) రుణగ్రహీతలు/హామీదారుల యొక్క సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కులు, సురక్షితమైన ఆస్తులను విడుదల చేయడానికి అమ్మకం కేటాయించడం వంటి అధికారం కలదు (2) లీజు, కేటాయింపు లేదా అమ్మకం మరియు తెలుసుకున్న సెక్యూర్డ్ అస్సెట్స్ ద్వారా బదిలీ చేసే హక్కులతో సహా సురక్షితమైన ఆస్తుల నిర్వహణను స్వాధీనం చేసుకోని నిర్వహణ మరియు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ చేత సురక్షితమైన ఆస్తుల యొక్క ఏదైనా బదిలీ అన్ని హక్కులు మరియు బదిలీ చేయబడిన సురక్షిత ఆస్తులకు సంబంధించి ఉంటుంది, ఇది మీ ద్వారా బదిలీ చేయబడింది.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టుట/తనాఖ పెట్టడం మరియు పైన సూచించిన ఏదైనా సెక్యూర్డ్ అస్సెట్స్ ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా) మీరు దీని నుండి నిషేధించబడ్డారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 28.12.2023

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

సంపాదకీయం

ఎర్ర సముద్రంలో పరిణామాలు

అగ్రరాజ్య ఆధిపత్య క్రీడలో భాగంగా గాజాలో ఇజ్రాయిల్ గత 80 రోజులుగా సాగిస్తున్న నరమేధం ప్రపంచ యవనికపై విపరీత పరిణామాలకు దారి తీస్తోంది . 21 వేల మందికిపైగా పాలస్తీనీయులను పొట్టనపెట్టుకున్న ఇజ్రాయిల్ హంతక దాడులను ఆపాలంటూ హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రం గుండా రాకపోకలు సాగించే ఇజ్రాయిలీ సరకు రవాణా నౌకలతో బాటు, దానికి మద్దతు ఇస్తున్న దేశాల నౌకలను కూడా లక్ష్యంగా చేసుకోవడం ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి.

ప్రపంచమంతా గర్హిస్తున్నా, దాడులు ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి తీర్మానాలు చేస్తున్నా ఇజ్రాయిల్ పట్టించుకోవడం లేదు. ఇజ్రాయిల్‌కు బాహాటంగా ఆయుధాలు, డబ్బు అందిస్తున్న అమెరికా తక్షణం కాల్పులు విరమించాలన్న ఐరాస భద్రతా మండలి తీర్మానాలన్నింటినీ వీటో చేస్తోంది. వైద్యసాయం, ఆహారం అందకుండా 20 లక్షలమందికిపైగా ఆకలి కోరల్లో చిక్కుకునే పరిస్థితికి కారణమైంది. అమెరికా ఒత్తిడికి తలొగ్గి మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను పణంగా పెట్టడానికి సిద్ధమైంది. సైద్ధాంతికంగా తనకు సన్నిహితమైన పచ్చి మితవాద నెతన్యాహు ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నది.

ఎర్రసముద్రంలో సరుకు రవాణా నౌకలపై హౌతి తిరుగుబాటు దారులు జరుపుతున్న దాడులకు అమెరికాతో బాటు దానికి తందాన తాన అంటున్న మోడీ ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలి.

ప్రపంచ నౌకా రవాణాలో 30 శాతం, వ్యాపారంలో 12 శాతం, సముద్ర జలాలపై పెట్రోలియం వాణిజ్యంలో 10 శాతం మధ్యధరా సముద్రాన్ని హిందూ మహాసముద్రంతో కలిపే ఎర్రసముద్రం మీదుగానే సాగుతున్నాయి. మోడీ ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానం ఫలితంగా భారత్ నావికా వాణిజ్యం ఇప్పుడు ప్రమాదంలో పడింది. ఇజ్రాయెల్ వెళు‌తున్న నౌకలే ప్రధాన లక్ష్యమని అంటున్నా, దానితో అంటకాగుతున్న పలు దేశాల నౌకలపై దాడులు జరుగుతున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ హంతక దాడులను తక్షణం నిలిపివేసేలా చూడడమేనని హౌతీ తిరుగుబాటు దారులు ప్రకటించారు. గత వారం అరేబియా సముద్రం మీదుగా ఇండియా వస్తున్న వాణిజ్యనౌక ఎంవి కెమ్ ప్లూటో మీద గుజరాత్‌కు నాలుగువందల కిలోమీటర్ల దూరంలో డ్రోన్ దాడి జరిగింది. ఆ తరువాత కొద్దిగంటల్లోనే సౌదీనుంచి వస్తున్న ఎంవి సాయిబాబా మర్చంట్ నౌక మీద ఎర్రసముద్రంలో దాడి జరిగింది. సౌదీ యువరాజు మొహ్మద్ బిన్ సల్మాన్‌కు భారత ప్రధాని ఫోన్ చేసి ఎర్ర సముద్రంలో భారతీయ నౌకలకు భద్రత కల్పించేలా చూడాలని అభ్యర్థించారు. ఈ పరిస్థితి ఎందుకొచ్చింది?

గత మూడునెలల్లో 15 నౌకలు ఎర్ర సముద్రంలో దాడులకు గురయ్యాయి. ముఖ్యంగా బాబ్ ఎల్ మండెబ్ మార్గంలో రవాణా ప్రమాదంలో పడింది. దీంతో ఎర్రసముద్రాన్ని వదిలి, గతంలో మాదిరిగా గుడ్‌హోప్ అగ్రాన్ని చుట్టి నౌకలు రాకపోకలు సాగించే విషయం ఆలోచిస్తున్నాయి. కంపెనీలు ప్రతీ కంటైనర్‌మీద ఏడువందల డాలర్ల సర్‌చార్జి విధిస్తూండటం, బీమా కంపెనీలు రేట్లు పెంచడం వంటివి కూడా తోడైనందున ఇది ధరల పెరుగుదలకు మరింత ఆజ్యం పోసే ప్రమాదముంది. హౌతీ తిరుగుబాటు దారుల చర్యను ఆసరా చేసుకుని ఈ సముద్రంపై తన ఆధిపత్యాన్ని పెంచుకోవడానికి అమెరికా ఒక కొత్త కూటమిని తెరపైకి తెచ్చింది. దీనిలో భాగమే పది దేశాలతో మేరిటైమ్ కొయిలేషన్ ఏర్పాటు. ఆయా దేశాల యుద్ధనౌకలతో గస్తీ తిరుగుతూ సరుకు రవాణాకు రక్షణ కల్పిస్తామని అమెరికా చెబుతోంది. ఏతావాతా అమెరికా, ఆయా దేశాలు యుద్ధనౌకలను రక్షణకవచాలుగా పంపినా, భారతదేశం గస్తీపెంచినా దాడులను పూర్తిగా నిరోధించడం, ఈ మార్గాన్ని గత సురక్షిత స్థాయికి తేవడం అంత తేలికైన విషయమేమీ కాదు. హౌతీని బూచిగా చూపి ఈ ప్రాంతంపై తమ గుత్తాధిపత్యాన్ని చలాయించడం కోసం అమెరికా, దాని మిత్ర పక్షాలు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయిల్ దుష్ట కూటమిలో భారత్ కూడా చేరడం మన దేశ ప్రయోజనాలకే పూర్తి విరుద్ధం. ఈ దుష్ట కూటమి నుంచి భారత్ వెంటనే వెనక్కి రావాలి. ఆ దిశగా మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి.

మహనీయుల మాట



ఒక ధ్రువం వద్ద సంపద పోగుపడడం అంటే, వ్యతిరేక ధ్రువం వద్ద దుఃఖం, వేతన బానిసత్వం, అజ్ఞానం, మానసిక వేదనను తీవ్రతరం కావడమే.

-కారల్ మార్క్స్

విశ్లేషణ

రాష్ట్రంలో సమ్మెల సైరన్

రాష్ట్ర రాజకీయాలను ప్రజామార్గం పట్టిస్తామని విజయవాడలో జరిగిన ప్రజారక్షణ భేరి సభలో సిపిఎం విస్పష్టంగా ప్రకటించింది. అందుకు ముందుగా పోలవరం నిర్వాసితుల పాదయాత్ర చేసింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రజా ప్రణాళిక రూపొందించింది. నిర్దిష్టమైన డిమాండ్ల ఆధారంగా ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తుంది. రాజకీయం అంటే వ్యక్తిగత విమర్శలు చేయడం, బూతులు మాట్లాడడం, ఎదో ఒక పార్టీ పక్షాన నిలవడం కాదు, ప్రజల పక్షాన నిలచి పోరాడడం, పోరాటాలకు దన్నుగా నిలవడం అని ఆచరించి చూపుతుంది. కార్మిక, కర్షక ఉద్యమాలే రాష్ట్ర భవిష్యత్‌కు దిక్సూచి.

వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులపై అతి జుగుప్సాకరమైన బూతులు, కులాల చిచ్చులు, రాజకీయ దాడులు, ప్రతిదాడులు, కేసులు, కోర్టులు, జైల్లు ఇవే గత కొద్ది రోజుల క్రితం వరకు ఆంధ్రనాట ప్రధాన రాజకీయ పార్టీల అజెండాలు. అధికారం కోసం ఇంత దిగజారడం ఏమిటని పెద్దలు, రాజకీయమంటే ఇలా వుంటుందా అని యువతరం నిస్తేజపోతున్నవేల, కష్టజీవుల ఉద్యమ బాట కొత్త ఆశలను చిగురుస్తుంది. చెత్తచెదారలన్నింటిని ఉప్పెన వచ్చి ఊడ్చేసినట్లు అన్ని పార్టీల నేతల నోట కార్మికుల, శ్రమజీవుల గురించి మాట్లాడేటట్లు ఈ సమ్మెలు చేయగలుగుతున్నాయి. లక్ష మందికి పైగా అంగన్‌వాడీ మహిళలు గత 17 రోజులుగా మొక్కవోని దీక్షతో సమ్మె చేస్తుండడం ఆంధ్రదేశంలో మబ్బుల చాటున ఆగాయనుకుంటున్న అరుణకాంతులు ప్రకాశించడం రాష్ట్రానికి నవోదయం. వాస్తవంగా గత సంవత్సరంలోనే ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరుబాటపట్టారు. కాని ఆ ఉద్యమాన్ని, ఆ తర్వాత ఆ ఉద్యోగులను అనేక రకాలుగా పాలకులు వేధిస్తూనే ఉన్నారు. ఇంతటితో అంతా ప్రశాంతం అనుకుంటున్న వేళ రాష్ట్రంలో వరుస సమ్మెల సైరన్ మారు మ్రోగుతుంది. అంగన్‌వాడీల తో మొదలైన ఈ సమ్మెల పరంపరలో ప్రస్తుతానికి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు చేరారు. ఇంకా ఆశా కార్మికులు, వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు సమ్మెలకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే బాటలో మరికొందరు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సమ్మె చేస్తున్నా, లేదా చేయడానికి సిద్ధమవుతున్న కార్మికుల, ఉద్యోగుల మొదటి డిమాండ్ తమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని, రెండవ డిమాండ్ సుప్రీం కోర్టు ఇచ్చిన సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని. అన్ని హామీలు అమలు చేసామని అధికార పార్టీల నేతలు చెబుతుంటే మా హామీల మాటేమిటని కార్మికులు, ఉద్యోగులు అడుగుతున్నారు. 'ఇప్పుడు అమలు చేయకపోతే ఇంకెప్పుడు' అని పోరుబాట పట్టారు. సినిమాలో చెప్పినట్లు నిశ్శబ్ధం ఎంత భయంకరంగా వుంటుందో లేదో కాని నిజం చాల భయంకరమైంది. దాన్ని ఎంత దాచాలని చూసినా అది దాగదు. సమయానకూలంగా అది బయటకు వచ్చి తన విశ్వరూపాన్ని చూపుతుంది. నేడు ఆంధ్రరాష్ట్రంలో ఆ నిజమే కార్మిక, ఉద్యోగుల చేత సమ్మె సైరన్ మ్రోగిస్తుంది. ఆంధ్ర రాజకీయాలను కార్మికుల, శ్రమజీవుల మార్గం పట్టిస్తుంది.

రాజకీయం అంటే ప్రజాసేవ అనే అర్థం మారిపోయి చాలా కాలమైంది. పేదరికం, దారిద్ర్యం, సాంఘికవివక్ష లాంటి అనేక రుగ్మతల కంబధహస్తాల్లో చిక్కుకున్న అత్యధికులకు సేవచేయడం, వారి జీవితాలను మెరుగుచేయడమే మనిషి పుట్టుకకు పరమార్థమని, అందుకు రాజకీయం, తద్వార వచ్చే పదువులు మార్గాలని నాటి తరం భావించింది. అందుకే వారు సుఖసౌఖ్యాలను, ఆస్థులను, వారసులను అన్నింటిని ఒదలుకొని ప్రజాసేవ చేశారు. ఆదర్శనీయులుగా చరిత్రలో మిగిలారు. అందులో కమ్యూనిస్టులు అందరికంటే మరింత ముందుభాగాన నిలిచారు. లక్షలాది జనం గుండెల్లో చెదరని ముద్ర వేశారు. కాలం మారిందనే పేరుతో విలువల వలువలు ఊడదీసే నేతలే నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారు. వీరు చేసే అక్రమాలకు, అవినీతికి, దోపిడికి, దౌర్జన్యానికి అక్రమ సంపాదనలకు ప్రజల్లో వచ్చిన మార్పులే కారణమని సిగ్గువిడచి సమర్థించుకుంటున్నారు. నాటి నేతలకు జాతీయోద్యమ స్ఫూర్తి, ప్రపంచ పరిణామాలు ఆదర్శంగా ఉన్నాయి. నేటి నేతలకు ప్రపంచబ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలు అవి నేర్పిన అబద్ధాలు, అక్రమాలు, అవినీతి మార్గదర్శకంగా ఉన్నాయి. అందుకే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కష్టాల గురించి మాట్లాడి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సుఖాలు మాత్రమే చూసుకుంటున్నారు. అధికారం కోసం ఎన్ని అబద్ధాలైన, ఎన్ని హామీలైన ఇవ్వాలి, అధికారం వచ్చాక ప్రజలను, కష్టజీవులను అణచివుంచాలన్నది నేటి నేతల విధానంగా మారింది. ఇలాంటి వారికి ఢిల్లీ మోడీ అప్రకటిత గురువు అయ్యారు.

వి. రాంభూపాల్

సమ్మెలకు ఎవరు కారణం?

అంగన్‌వాడీ ఉద్యోగులకు 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలంగాణా కంటె వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తానని వాగ్దానం చేశారు. ఇప్పుడు తెలంగాణ లో వర్కర్ కు రూ.13,650, మినీ వర్కర్‌కు, హెల్పర్‌కు రూ.7,800 ఇస్తుండగా ఆంధ్ర ప్రదేశ్‌లో వరుసగా రూ.11,500, రూ.7,000 మాత్రమే ఇస్తున్నారు. అంటే పొరుగు రాష్ట్రం కంటె వర్కర్‌కు రూ. 2,150, మినీ వర్కర్‌కు,హెల్పర్‌కు రూ. 800లు తక్కువ. తెలంగాణ లో మిని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చారు. రూ. 1800లు వేతనం పెంచుతామని కొత్త ప్రభుత్వం ప్రకటించింది. తానకు తాను తెలంగాణ పోలికతెచ్చి మాట ఇచ్చి నేడు మాట తప్పడం ఏమిటని అంగన్‌వాడీలు అడుగుతున్నారు. రాత్రికి రాత్రి సమ్మె చేసింది కాదు. గత నాలుగున్నరేళ్ళుగా విధులకు ఇబ్బందులు లేకుండా ప్రాజెక్టుల వద్ద అధికారులకు వినతిపత్రాలు, ధర్నాలు, చవరకు ఛలో విజయవాడ నిర్వహించి ముఖ్యమంత్రి కి తమ సమస్యలు చెప్పుకోడానికి ప్రయత్నించారు. పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి ఎక్కడి వారిని అక్కడ అరెస్టులు చేసి సమ్మెకు కారణమయ్యారు.

అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును మన రాష్ట్రంలో అమలు చేసి తమకు గ్రాట్యుటీ చెల్లించాలనీ అంగన్‌వాడీలు అడుగుతుంటే కోర్టుకు వెళ్లి డైరెక్షన్ తీసుకరండి అని మంత్రి గారు సెలవిస్తున్నారు. అంగన్‌వాడీ నాయకులను చర్చలకు పిలిచి ముఖ్యమంత్రికి మహిళల మీద ప్రేమ ఉంది సంక్రాంతి వరకు సమ్మెను ఆపండి అని సూక్తిరత్నావళి బోధించాలని చూస్తున్నారు. త్వరలో ఎన్నికలు రానున్నాయని ఒకవైపు ముఖ్యమంత్రి చెబుతుంటే, మరోవైపు సంక్రాంతి వరకు ఆగమనడంలోని ఆంతర్యాన్ని అంగన్‌వాడీ సంఘాల నాయకులు గుర్తించారు. ఇప్పటికే చాలా ఆగాము, ఇప్పుడు పరిష్కరించకపోతే ఇంకెప్పుడు అని పట్టుదలతో సమ్మెను కొనసాగిస్తున్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులు వారం రోజులకు పైగా సమ్మె చేస్తున్నారు. విద్యాశాఖ పరిదిలో పనిచేస్తున్న వీరికి పిఆర్సీ అమలు చేయకుండా, నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. మినిమం ఆఫ్ టైమ్ స్కేల్ అమలు చేస్తామని ఈ ప్రభుత్వమే జీఓలు మీద జీవోలు ఇచ్చి, అమలు చేయడంలేదు. ప్రాజెక్టులో ఒకే క్యాడర్ ఉద్యోగులకు రకరకాల వేతనాలు చెల్లిస్తూ, కొత్త విధానాలకు తెరలేపి, పాత వారికి జీతం పెంచకుండా, కొత్తగా నియమితమైన వారికి జీతం పెంచే సాంప్రదాయాన్ని మొదలుపెట్టారు. సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలని, హెచ్.ఆర్ పాలసీ అమలు చెయ్యాలనే వారి డిమాండ్లు వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు న్యాయమైనవిగా, అధికారంలోకి వచ్చాక అన్యాయమైనవిగా కనిపించడానికి ఎవరు కారణం?

మున్సిపల్ ఉద్యోగ, కార్మికులు గత నాలుగు రోజులుగా సమ్ము చేస్తున్నారు. నేటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు, తర్వాత కూడా మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందర్నీ "మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 నెలల్లో పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ ను వారం రోజుల్లోనే రద్దు చేస్తామని హామీలు ఇచ్చారు" అధికారం వచ్చి 5 సం॥లు పూర్తికావస్తున్నా ఆ హామీలు అమలు చేయలేదు. గత నాలుగున్నరేళ్లలో అనేక రూపాల్లో తమ సమస్యలను అధికారుల, మంత్రుల దృష్టికి ఈ కార్మికులు తెచ్చారు. మున్సిపల్ కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్‌లు జరిపి ఆమోదించన వాటిని కూడా అమలు చేయలేదు. ఉదా: 2022 జూలైలో ఈ కార్మికులు చేసిన ఐదు రోజుల సమ్మె సందర్భంగా ఇంజినీరింగ్ కార్మికులకు జీఓ ఆర్టీ నెం. 30 సవరించి వాటర్ సెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితర కేటగిరీలకు కార్మికశాఖ ప్రతిపాదించిన జీతాలు చెల్లించాలి. కాని అమలు చేయలేదు. ఈ సంవత్సరం జూన్ 27న ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆగస్టు 10న మంత్రులు చర్చలు జరిపి అంగీకరించిన హామీలు నేటికీ అమలు కాలేదు. పబ్లిక్ హెల్త్ పరిధిలోని చెత్త తరలించే వాహన డ్రైవర్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మలేరియా, పార్కుల్లో పనిచేసే కార్మికులకు గత మూడేళ్లుగా హెల్త్ అలవెన్సు చెల్లించడం లేదు. మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికి దూరం చేశారు.

ప్రస్తుతం సమ్మె చేస్తున్న కార్మికులే కాదు ఉద్యోగ, ఉపాధ్యాయులు అదే బాట పట్టే పరిస్థితులు వచ్చాయి. ఇందుకు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. అధికారం వచ్చిన ఆరు వారాల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తాననే ముఖ్యమంత్రి హామీ ఇప్పటి వరకు అమలుకు నోచుకోకపోగా, ప్రతి నెల మొదటివారంలో వేతనాల కోసం, గతంలో ఉన్న సదుపాయాల రక్షణ కోసం ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి.

ప్రతిపక్షాల వైఖరి

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో జరుగుతున్న అన్ని సమ్మెలకు మద్దతు ప్రకటించింది. కొన్ని ప్రాంతాల్లో నాయకులు సమ్మె శిబిరాలకు వెళ్ళి సంఘీభావం తెలపడమే కాకుండా మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ సమస్యలన్నీ తీరుస్తామని చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారు. కానీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదు? అని కార్మికులు అడుగుతున్న ప్రశ్నలకు వారి వద్ద సమాధానాలు లేవు. కారణం వారు, వీరు, బిజెపి, దాని కూటమిలో భాగస్వామైన జనసేన ఈ పార్టీల ఆర్థిక విధానాలన్నీ ఒక్కటే. కాకులను కొట్టి గద్దలకు వేసే విధానాలే నేటి కార్మిక వర్గం ఎదుర్కొంటున్న దురవస్థలన్నింటికీ మూలం. ఆ విధానాల్లో మార్పు రాకుండా కార్మికుల కష్టాలను తీరుస్తామని ఎవరు చెప్పిన అది వంచన, బూటకం అన్నది అనుభవ సత్యం. అందుకే శ్రమజీవులకు, ప్రజలకు వినాశకరమైన ఆ ఆర్థిక విధానాలు మారాలి. అందుకు పోరాటాలు, సమ్మెలు మార్గాలు.

సిపిఎం ప్రజా పోరు మార్గం

రాష్ట్ర రాజకీయాలను ప్రజామార్గం పట్టిస్తామని విజయవాడలో జరిగిన ప్రజారక్షణ భేరి సభలో సిపిఎం విస్పష్టంగా ప్రకటించింది. అందుకు ముందుగా పోలవరం నిర్వాసితుల పాదయాత్ర చేసింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రజా ప్రణాళిక రూపొందించింది. నిర్దిష్టమైన డిమాండ్ల ఆధారంగా ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తుంది. రాజకీయం అంటే వ్యక్తిగత విమర్శలు చేయడం, బూతులు మాట్లాడడం, ఎదో ఒక పార్టీ పక్షాన నిలవడం కాదు, ప్రజల పక్షాన నిలచి పోరాడడం, పోరాటాలకు దన్నుగా నిలవడం అని ఆచరించి చూపుతుంది. కార్మిక, కర్షక ఉద్యమాలే రాష్ట్ర భవిష్యత్‌కు దిక్సూచి.

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

ఉపాధి లేని అభివృద్ధి - దేశానికి పెనుముప్పు

గత ఏడాది బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దాటి భారత్ అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. 2030 నాటికి ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొంది, ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుంద ని మోడీ ప్రభుత్వం ఊదరగొడుతున్నది. నెలవారీ జి.యస్.టి 1.5 లక్షల కోట్ల రూపాయలు వసూలు అవుతున్నా , సెన్సెక్స్, నిఫ్టీ సూచీ పెరుగుతున్నా , ప్రపంచంలోనే అత్యధిక కుబేరులు ఈ దేశంలో ఉన్నా, భారతదేశ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవిస్తున్నారా? నేటికీ సుమారు 28 కోట్ల జనాభా అర్థాకలితో అలమటిస్తున్నారు. 21 కోట్ల మంది అనారోగ్యాలతో, కొన్ని కోట్ల మంది నిరుద్యోగంతో , పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 18.7 శాతం జనాభా అందునా 15-24 మధ్య వయస్సు గల వారిలో 58.1 శాతం పోషకాహార లోపం ఉంది. ఇవన్నీ దేనికి సంకేతం..!?.

నేటికీ అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, మంచినీరు అందక అలమటిస్తున్న అభాగ్యులు ఎందరో.... పేదరికం పెను శాపంలా పరిణమిస్తూనే ఉంది. అయినప్పటికీ కుబేరుల సంఖ్య పెరుగుతూ, కొద్ది మంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకతం కావడం జగమెరిగిన సత్యం. ఒక పక్క సంపద పెరుగుతున్నా, పంపిణీ అసమానతల వలన పేదరికం నానాటికీ పెరుగుతోంది అనే విషయం గుర్తెరగాలి.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం భారత్ లో తిరిగి " క్షయ" వ్యాధి విజంభణకు ప్రధాన కారణం దారిద్ర్యం, పోషకాహార లోపం అని తెలిపారు. 2020-2022 మధ్య కాలంలో 38 లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిపోయారు అంటే భారత్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల భారతీయులు ఉన్నారు.1970-90 మధ్య కాలంలో " మేధోవలసలు" ఎక్కువగా జరిగితే, నేడు దీనికి తోడు, " వ్యాపార వలసలు" కూడా జోరందుకున్నాయి. కారణం ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదు. మౌలిక సదుపాయాలు కల్పనలో విఫలం చెందుతోంది. తరచూ మతపరమైన ఉద్రిక్తతలు, సామాజిక సమస్యల కారణంగా, రాజకీయ విధానాల వలన పారిశ్రామిక వేత్తలు మనదేశంలో పెట్టుబడి పెట్టి పరిశ్రమలు స్థాపించకుండా, విదేశీ బాట పడుతున్నారు. కేవలం గత ఏడాది 2022లో 7000 మంది కోటీశ్వరులు విదేశీ పౌరసత్వం తీసుకున్నారు. కారణం ఇక్కడ యువతకు సరైన ఉద్యోగావకాశాలు లేకపోవడమే.. 90 శాతం మంది డ్రైవర్లుగా,భవన నిర్మాణ కార్మికులుగా అసంఘటిత కార్మికులుగా వలసబాట పడుతున్నారు. గల్ఫ్ దేశాలకు, తైవాన్, ఇజ్రాయెల్, కువైట్ వంటి దేశాల్లో ఇప్పటికే అనేక మంది వెళ్లారు. ఈ విధంగా సంపన్నులు, వత్తి నిపుణులు, మేధావులు, విద్యార్థులు విదేశీ బాట పడుతుంటే భవిష్యత్తులో భారత్ పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న తలెత్తుతోంది. మానవాభివృద్ధి సూచీలో భారత్ పరిస్థితి మెరుగుపడకుండా దేశం అభివృద్ధి చెందుతోందని గణాంకాలు ఎన్ని ఒలకబోసినా ప్రయోజనం ఉండదు. ప్రతీ ఏటా 25 లక్షల మంది వలసబాట పడుతున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళ్లి, అక్కడే స్థిరపడుతున్నారు. వీరిలో మన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు అధికంగా ఉన్నారు.



ఐ.ప్రసాదరావు

మనదేశంలో కొత్త ఉద్యోగాలు లేక పోవడం, పెరిగే ధరలు, పన్నుల భారం, సామాజిక వివక్ష, మత విద్వేషాలు ప్రజలను కుంగతీస్తున్నాయి. పిల్లల చదువులు ఖరీదుగా మారటం, వైద్య ఖర్చులు భారీగా పెరిగిపోవడం ప్రశ్నించేవారి గొంతునొక్కడం, ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేయడం వంటివి భారత్ అభివద్ధికి సవాల్ గా మారనున్నాయి. ప్రతీ ఏటా పది కోట్ల మంది యువత లేబర్ మార్కెట్లోకి వస్తున్నా, అవకాశాలు లేవు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. అలాగే నిరుద్యోగంతో బాధపడుతున్న యువత పెద్ద సంఖ్యలో ఉన్న దేశంగా కూడా భారత్ రికార్డుకెక్కింది. ప్రభుత్వాలు వాస్తవ పరిస్థితిని గుర్తించి, సరైన ప్రణాళికతో అభివృద్ధికి బాటలు వేయాలి. ఉపాధి రహిత అభివద్ధి వల్ల ఏ దేశమూ ముందుకుపోలేదు అనే విషయాన్ని పాలకులు గ్రహించాలి. యువత శక్తి యుక్తిలను పూర్తిగా వినియోగించుకోవాలి. నాణ్యమైన విద్య వైద్యం అందించాలి. నైపుణ్యాభివద్ధికి చర్యలు తీసుకోవాలి. బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, శాస్త్ర సాంకేతిక రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలన అందివ్వాలి. బడా కార్పొరేట్లకు ప్రభుత్వ సొమ్మును దారాదత్తం చేయడానికి బదులు విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కోసం వాటిని వెచ్చిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఇప్పటికీ దేశంలో 60శాతం మందికి జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటపడవేసే మార్గాల గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివద్ధి లక్ష్యాలకు నిర్దిష్ట కాలవ్యవధితో కూడిన ప్రణాళికలు రూపొందించాలి. మాయ మాటలతో, బూటకపు వాగ్దానాలతో, మత రాజకీయాలతో ముందుకొచ్చే పార్టీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే వారికి పట్టం కట్టాలి. యువత ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

రచయిత సెల్ నెంబర్ 6305682733.

కామెంట్

గాజాలో దాడుల విస్తరణ !

గాజాలో ఇజ్రాయెలీ దళాల నరమేధం 83వ రోజుకు చేరింది. బుధవారం నాటికి 21,110 మంది పాలస్తీనియన్లు మరణించగా 55,243 మంది గాయపడ్డారు. వీరిలో మూడింట రెండువంతులకు పైగా పిల్లలు, మహిళలే ఉన్నారు. అనేక వేల మంది ఆచూకీ లేదు.ఇప్పటికిప్పుడే దాడులు ముగిసే అవకాశం లేదని కొన్ని నెలలపాటు కొనసాగవచ్చని ఇజ్రాయెల్ దళాల ప్రధాన అధికారి హర్జీ జెలెవీ, దాడులను మరింతగా విస్తరిస్తామని మంత్రి బెన్నీ గాంట్జ్ ప్రకటించాడు.వర్తమాన కాల హిట్లర్ నెతన్యాహు అని టర్కీ అధినేత ఎర్డోగన్ వర్ణించాడు.గాజాలో పరిస్థితి విషమిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ మరోసారి హెచ్చరించింది. అయినప్పటికీ అపరమానవతావాద కబుర్లు చెప్పే అమెరికా, ఇతర పశ్చిమదేశాలు దుర్మార్గాన్ని ఆపేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఇంకా ఎగదోసేందుకు చూస్తున్నాయి. హమస్ సాయుధులను పూర్తిగా అంతం చేసేందుకు తమ దగ్గర ఇంద్రజాల పరిష్కారాలు లేవని, వారు పౌరదుస్తుల్లో ఉంటున్నందున వారందరినీ చంపామని తాము చెప్పటం లేదని హర్జీ జెలెవీ చెప్పటం, ఇప్పటి వరకు 500 మంది వరకు ఇజ్రాయెలీ సైనికులు మరణించటం, 2066 మంది తీవ్రంగా గాయపడినట్లు వచ్చిన వార్తలు అక్కడి తీవ్ర ప్రతిఘటనకు అద్దం పడుతున్నాయి. ఈ సంఖ్యలను తక్కువగా చూపి తమ పౌరులను ఇజ్రాయెల్ పాలకులు తప్పుదారి పట్టిస్తున్నారు. తరతరాలుగా దాడుల మధ్య పుట్టి, దాడుల్లో పెరిగి దాడుల్లోనే మరణిస్తున్న పాలస్థీనియన్లు తమ మాతృభూమి కోసం ఎన్నిత్యాగాలకైనా సిద్దపడుతున్నారన్నది స్పష్టం. ఇజ్రాయెల్ దళాలు కూల్చివేస్తున్న భవనాల శిధిలాల వెనుక ఏ అరబ్బు దేశభక్తుడు ఉన్నాడో, ఎక్కడ ఏ బాంబు ఉందో అన్నట్లుగా యూదు దురహంకారులు భయపడుతున్నారు. ఒక భవనాన్ని కూల్చివేశామంటే అది తమ సైనికులకు ప్రమాదకారిగా తయారవుతున్నదని సైనిక అధికారే చెప్పాడు.తమ లక్ష్యాన్ని సాధించేందుకు, బందీలుగా ఉన్నవారిని విడిపించుకొనేందుకు శక్తివంతంగా మిలిటరీ, మోసకారిపద్ధతుల్లో కూడా పని చేస్తున్నామని అన్నాడు.

మిలిటరీకి చేయాల్సింది చేయటం లేదని ఏకంగా ఆ దేశ ఆర్థికమంత్రి నిర్ బార్కట్ చెప్పటం సైనికుల కుటుంబాల్లో తలెత్తుతున్న ఆగ్రహాన్ని చల్లార్చేందుకే అన్నది స్పష్టం.తమ దేశం సురక్షితమైన నెతన్యాహు హస్తాల్లో ఉందన్న ఇజ్రాయెలీల భ్రమలు ఎంతోకాలం కొనసాగవు. సాధారణ పౌరుల నుంచి ఇప్పటికే వత్తిడి పెరుగుతోంది.అక్టోబరు ఏడున ఇజ్రాయెల్‌పై హమస్ దాడి గురించి గూఢచారి శాఖకు ముందే తెలిసినప్పటికీ పట్టించుకోలేదని తాజాగా మీడియా పేర్కొన్నది. ఇదే నిజమైతే అతగాడి రాజకీయ భవిష్యత్ అనిశ్చితం కావటమేగాక విచారణను ఎదుర్కొన్నా ఆశ్చర్యం ఉండదని విశ్లేషకులు చెబుతున్నారు. మిలిటరీకి పెరుగుతున్న నష్టాలు, మిగిలిన బందీల విడుదలకు చర్యలు తీసుకోకపోవటంతో జనం నుంచి రోజురోజుకూ వత్తిడి పెరుగుతోంది.

ఒకవైపు హమస్ సాయుధులను ఎప్పటిలోగా అదుపు చేస్తారో తెలియని స్థితి. రెండో వైపు దాడుల ఖర్చు పెరుగుతున్నది. పశ్చిమ దేశాలు భారీ మొత్తాల్లో సాయం చేస్తున్నప్పటికీ ఎంతకాలం, ఎంత మేర అన్నది వాటి ముందున్న ప్రశ్న. ఇజ్రాయెల్‌ను పెంచి పోషించి ఇప్పటికే మధ్య ప్రాచ్య దేశాలు కొన్నింటిని అమెరికా అదుపులోకి తెచ్చుకుంది. గాజాను సర్వనాశనం చేసినందువల్ల వారికి వచ్చే అదనపు లబ్ది ఏమీ ఉండదు. మిలిటరీ ఖర్చు ఊహించినదాని కంటే ఎక్కువగా ఉంది.హమస్‌పై ప్రారంభించిన దాడుల ఖర్చు ఇప్పటికి 13.8బిలియన్ డాలర్లుగా అంచనా వేయగా దానిలో ఉత్తర, దక్షిణ సరిహద్దు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ పౌరుల తరలింపుకే 9.6బి.డాలర్లు అవుతుందట. మారణహోమం సందర్భంగా యూదుల పట్ల హిట్లర్ అనుసరించిన వైఖరికీ ఇప్పుడు అరబ్బుల పట్ల నెతన్యాహు చేస్తున్నదానికి ఎలాంటి తేడా లేదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ బుధవారం నాడు తమ పార్లమెంటులో చేసిన వ్యాఖ్య నూటికి నూరుపాళ్లు నిజం. హిట్లర్ జర్మనీ, ఆక్రమిత ప్రాంతాల్లో నాజీ శిబిరాలను నిర్వహిస్తే ఇజ్రాయెల్ నేడు గాజాను అలాంటి దుర్మార్గాల కేంద్రంగా మార్చివేసింది. అంతర్జాతీయ చట్టాలు, సాంప్రదాయాలను ఉల్లంఘించి యుద్ధ నేరాలకు పాల్పడుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పౌరులను తరిమికొట్టటం, ఐరాస కేంద్రాలతో సహా ఆసుపత్రులు, విద్యా సంస్థలు, నిర్వాసిత శిబిరాల మీద వైమానిక, టాంకులతో దాడులు జరపటం నాజీల దుర్మార్గాల కంటే తక్కువేమీ కాదు. ప్రధాని నెతన్యాహు, మంత్రులు, మిలిటరీ, పౌర అధికార యంత్రాంగాన్ని, వారికి నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న పశ్చిమ దేశాల నేతలను యుద్ధ నేరగాండ్లుగా ప్రకటించి విచారణ జరపాల్సి ఉంది. ఇందుకోసం అంతర్జాతీయంగా శాంతి శక్తులు మరింతగా డిమాండ్ చేయాల్సి ఉంది.

ఎం కోటేశ్వరరావు

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.

పంపాల్సిన మెయిల్ :

editpageps@gmail.com

ఎంఎస్‌పి, రుణమాఫీ, విద్యుత్ బిల్లులు రద్దు కోరుతూ..

పోరాటాలు తీవ్రతరం

- జనవరి 10 నుంచి 20 వరకు జన జాగరణ్ ప్రచారం
- 500 జిల్లాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్రాక్టర్ పరేడ్
- సంయుక్త కిసాన్ మోర్చా జనరల్ బాడీ సమావేశం నిర్ణయం

సంయుక్త కిసాన్ మోర్చా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎంఎస్‌పి, రుణమాఫీ, విద్యుత్ బిల్లులు రద్దు కోరుతూ.. పోరాటాలను తీవ్రతరం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నిర్ణయించింది. గురువారం ఎస్‌కెఎం ఆలిండియా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే ఏడాది (2024)లో రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రధాన డిమాండ్ల సాధనకు అన్ని పంటలు సి2ప్లస్50 శాతం ఎంఎస్‌పితో సేకరణ, అప్పుల ఉచ్చు నుండి విముక్తి చేసే రుణమాఫీ కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది. విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా తేని (లఖింపూర్ ఖేరీ రైతుల హత్యాకాండ వెనుక ప్రధాన కుట్రదారుడు)ని తొలగించాలని, ప్రాసిక్యూషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు పిలుపునిచ్చింది.

20 రాష్ట్రాల్లోని ఎస్‌కెఎం రాష్ట్ర యూనిట్లు వచ్చే ఏడాది జనవరి 10 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా ఇంటింటికీ ప్రచారం, కరపత్రాల పంపిణీతో భారీ 'జన జాగరణ్' ప్రచారాన్ని నిర్వహిస్తాయి. పెద్దయెత్తున నిరుద్యోగం, నియంత్రణ లేని ధరల పెరుగుదల, పేదరికం, రుణభారం, రైతులు, కార్మికులు, ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధానాలు, బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను బహిర్గతం చేయడమే ఈ భారీ ప్రచారం లక్ష్యమని ఎస్‌కెఎం పేర్కొంది. పట్టణ వలసలకు, ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి పాలనలో కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా జరగనున్న ఉమ్మడి, సమన్వయ పోరాట కార్యక్రమాల్లో ప్రజలు పెద్దయెత్తున పాల్గొనేలా ఈ ప్రచారం జరుగుతుందని, 30.40 కోట్ల కుటుంబాల్లో కనీసం 40 శాతం కుటుంబాలను కవర్ చేయాలనే లక్ష్యంతో ప్రచారానికి సిద్ధం కావడానికి రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీలు వెంటనే సమావేశమవుతాయని తెలిపింది.

ఎస్‌కెఎం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జిల్లా స్థాయిలో 2024 గణతంత్ర దినోత్సవమైన జనవరి 26న 'ట్రాక్టర్ పరేడ్'ను నిర్వహించనుంది. కనీసం 500 జిల్లాల్లో కవాతు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పరేడ్‌లో అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతులకు ఎస్‌కెఎం విజ్ఞప్తి చేసింది. ట్రాక్టర్ కవాతులో పాల్గొనే రైతులు రాజ్యాంగ సంస్థల జెండాలతోపాటు జాతీయ జెండాను ఎగురవేస్తారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికవాదం, సోషలిజం సూత్రాలను పరిరక్షిస్తామని రైతులు ప్రతిజ్ఞ చేయనున్నారు. ట్రాక్టర్లతో పాటు ఇతర వాహనాలు, మోటారు బైక్‌లు కూడా కవాతులో పాల్గొంటాయి.

మతపరమైన, కులతత్వ పోలరైజేషన్‌తో ప్రజలను దోపిడీ చేసే, విభజించే కార్పొరేట్, మతోన్మాదాన్ని ఓడించే సంకల్పానికి గుర్తుగా జన జాగరణ్ ప్రచారం, ట్రాక్టర్ కవాతును విజయవంతం చేయాలని ఎస్‌కెఎం దేశ వ్యాప్తంగా రైతులకు పిలుపునిచ్చింది. డిమాండ్లన్నిటినీ కేంద్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎస్‌కెఎం నేతలు అన్నారు.

విజయకాంత్‌కు ఘన నివాళి

చెన్నై : ప్రముఖ నటులు విజయ్‌కాంత్ భౌతికకాయాన్ని కడసారి చూసేందుకు వేలాదిమంది అభిమానులు చెన్నై చేరుకుంటున్నారు. సినీరంగంలో, రాజకీయ రంగంలో ఆయన సాధించిన విజయాలను నెమరువేసుకుంటున్నారు. ఆయనను తలచుకుంటూ పలువురు కన్నీటిపర్యంతమవుతున్నారు.

సందేశాత్మక చిత్రాలపై మక్కువ

విజయకాంత్ తన సినిమాల్లో ఏదో ఒక సందేశం ఉండేలా చూసుకునేవారు. దేశభక్తి సినిమాలైనా, గ్రామీణ నేపథ్య చిత్రాలైనా, ద్విపాత్రాభినయం చేయాలన్నా విజయకాంత్ అందరికంటే ముందుండేవారు. తనతో సినిమా నిర్మించే నిర్మాతలు ఆర్థిక సమస్యల్లో ఉన్నారని తెలిస్తే వారి నుంచి రెమ్యునరేషన్ తీసుకునేవారు కాదట. 27 ఏళ్ల వయసులో విజయకాంత్ 'ఇనిక్కుమ్ ఇలమై' (1979)తో ప్రతినాయకుడి పాత్రతోనే ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. అప్పటి నుంచి 2015 వరకు నిర్విరామంగా నటించారాయన. మూడు షిఫ్టుల్లో పనిచేసేవారు. కెరీర్ ఆరంభంలో 'దూరతు ఇడి ముళక్కం', 'సత్తం ఓరు ఇరుత్తరై' వంటి సినిమాలతో విజయాలు అందుకున్నారు. ఆయన నటించిన సినిమాల సంఖ్య 150కి పైగానే. 1984లో ఆయన నటించిన 18 సినిమాలు విడుదలవడం విశేషం. ఆయన నటించిన ఆఖరి సినిమా 'సగప్తం' (2015). విజయకాంత్ తమిళసినిమాల్లో మాత్రమే నటించారు. అయితే ఆ చిత్రాలు తెలుగులోనూ విడుదల కావడంతో ఇక్కడ కూడా ఆయన సుపరిచితులు. కెప్టెన్ ప్రభాకర్ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా 20కిపైగా సినిమాల్లో నటించిన ఆయన తనకంటూ ఓ మాస్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నా. కమల్‌హాసన్, రజనీకాంత్‌కు గట్టి పోటీ ఇచ్చారు. సినిమాల్లో బిజీగా ఉన్న సమయంలో 1990లో ప్రేమలతను వివాహం చేసుకున్నారు. విజయకాంత్, ప్రేమలత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు విజయ్ ప్రభాకర్, షణ్ముగ పాండ్యన్. సినీ వారసత్వాన్ని రెండో కుమారుడైన షణ్ముగ కొనసాగిస్తున్నారు.

చర్చలు అసంపూర్ణం

(మొదటి పేజీ తరువాయి)

ఉపసంఘంతో చర్చించాలని మంత్రి తెలపగా నాలుగున్నరేళ్లుగా కార్మికులు ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం స్పందించాలని

కోరారు. ఈ సమస్యను పరిష్కరించకుండా సమ్మెను విరమించేది లేదని నాయకత్వం మంత్రికి స్పష్టం చేసింది. 13 డిమాండ్లలో మూడు డిమాండ్లకు ప్రభుత్వం నుండి సానుకూలత వ్యక్తమైందని పేర్కొన్నారు. చెత్త తరలించే వాహన డ్రైవర్లు, యుజిడి, మలేరియా, పార్కులలో పనిచేసే కార్మికులకు హెల్త్ అలవెన్స్ చెల్లించేందుకు సిద్ధపడ్డారని, అలాగే జిఓ 30లో అన్యాయం జరిగిన మంచినీటి సరఫరా, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, యుజిడి, చైన్‌దళం, డ్రైవర్లు ఇతర విభాగాలకు చెందిన కార్మికులకు కార్మికశాఖ ప్రతిపాదనల మేరకు జీతాలు చెల్లించేందుకు సానుకూలత వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే రాజధాని ప్రాంతంతో సహా విలీన గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు చెల్లింపునకు ఆమోదం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అయితే వాటికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలు వస్తేనే నమ్మకం కుదురుతుందని పేర్కొన్నారు. వాహనాల్లో లైట్, హెవీ డ్రైవర్లకు ఒకే పద్ధతిలో జీతంచెల్లించే అంశంపై చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారని వివరించారు. హెల్త్ అలవెన్స్ చెల్లింపు సందర్భంగా సెలవు దినాలకు కోతలు విధించడం మానుకోవాలని కోరామని, దీనిపై మంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారని వివరించారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు సంబంధించిన చర్చ జరిగినప్పటికీ మంత్రి వైపు నుండి సానుకూలత రాలేదని వివరించారు. మంత్రి సమ్మెను వాయిదా వేసుకోవాలని పలుమార్లు కోరారని, అయినా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేవరకూ ఆందోళన విరమించేది లేదని తేల్చిచెప్పినట్లు తెలిపారు. సమ్మె యథాతథంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి ఆదిమూలపు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కార్మిక సంఘాల నాయకులను అడిగి సమస్యలు తెలుసుకున్నామని పేర్కొన్నారు. కొన్ని అంశాలపై గుంటూరు, విజయవాడ, మార్కాపురం కమిషనర్లతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించామని పేర్కొన్నారు. హెల్త్ అలవెన్సులపై గుంటూరు కమిషనర్‌తో మాట్లాడి పరిష్కరించామని వివరించారు. ఆప్కాస్ ద్వారా ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

'వైకోం' శతాబ్ది సావనీర్ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. భారతదేశ చరిత్రలోనే అపూర్వమైన ప్రజా ఉద్యమంగా 'వైకోం సత్యాగ్రహం'ను విజయన్ అభివర్ణించారు. కేరళీయుల గురించి తమిళ సోదరులు ఎంత గర్వపడుతున్నారో చెప్పడానికి చెన్నై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వేడుక ఒక నిదర్శమని అన్నారు. కేరళలో అనేక పునరుజ్జీవనోద్యమాలు జరిగినా వీటిల్లో వైకోం సత్యాగ్రహం ఒక ముఖ్యమైనదని, ప్రత్యేకమైనదని అన్నారు. కుల వ్యవస్థ, ఆర్య ఆధిపత్యం, బ్రాహ్మణ ఆధిపత్య దురాచారాలకు వ్యతిరేకంగా, ధైర్యంగా పోరాడిన పెరియార్ ఇవి రామస్వామి ఈ చారిత్రక పోరాటంలో పాల్గొనడానికి కేరళ వచ్చారన్న చారిత్రక వాస్తవాన్ని తమ రాష్ట్రం ఎప్పుడూ గర్వంగా గుర్తు చేసుకుంటుందని తెలిపారు. ఈ ఉద్యమం తరువాతే పెరియార్‌కు 'వైకోం వీరర్' బిరుదు వచ్చిందని గుర్తు చేశారు. ఈ సత్యాగ్రహంతోనే కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో అస్పృశ్యత నిర్మూలన, ఆలయ ప్రవేశానికి అనుకూలంగా తీర్మానం చేశారని తెలిపారు. వివిధ కులాల వారితో సహా వివిధ మతాల వారు ఈ ఉద్యమంలో పాల్గొన్నారని, ఇది ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు.

యాపిల్ హెచ్చరికలు నిజమే

(మొదటి పేజీ తరువాయి)

సెక్యూరిటీల చట్టాన్ని ఉల్లంఘించి అదానీ గ్రూపు సంస్థలకు చెందిన కోట్లాది డాలర్ల విలువైన వాటాలను కొందరు వ్యక్తులు రహస్యంగా ట్రేడింగ్ చేశారని, అందులో ఆయన సోదరుడు కూడా ఉన్నాడని, ఈ ఉదంతంపై వారం రోజుల తర్వాత ఓ కథనాన్ని ప్రచురించబోతున్నామని, దానిపై అదానీ వివరణ కావాలని ఆ ఇ-మెయిల్ సారాంశం. ఈ నేపథ్యంలో మంగ్నాలే ఫోన్‌కు అమ్నెస్టీ ఇంటర్నేషనల్, వాషింగ్టన్ పోస్ట్ సంయుక్తంగా ఫోరెన్సిక్ విశ్లేషణ జరిపాయి. అదానీని వివరణ కోరిన 24 గంటలలోనే దుండగులు మంగ్నాలే ఫోన్‌లో చొరబడి, అందులో పెగాసస్‌ను అమర్చారు. ఈ స్పైవేర్‌ను ఇజ్రాయిల్ కంపెనీ ఎన్‌ఎస్‌ఓ గ్రూప్ అభివృద్ధి చేసింది. దానిని ప్రభుత్వాలకు మాత్రమే విక్రయించానని ఆ గ్రూప్ చెబుతోంది. పాత్రికేయులపై క్రూరమైన చట్టాలను ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడం, వారిపై విష ప్రచారం చేయడం, వేధించడం, భయపెట్టడం వంటి చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటికితోడు చట్టవిరుద్ధమైన నిఘాతో జర్నలిస్టులకు ముప్పు కలిగిస్తున్నారని మా పరిశోధనలో తేలింది' అని అమ్నెస్టీ సెక్యూరిటీ ల్యాబ్ అధిపతి డాన్‌ఛా ఓ సియర్‌భాయిల్ తెలిపారు.

భారత్‌లోని కొందరు వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని పెగాసస్ స్పైవేర్‌ను మరోసారి ప్రయోగించే అవకాశం ఉన్నదని సాంకేతిక పర్యవేక్షణ ప్రక్రియలో భాగంగా జూన్‌లోనే తమ సెక్యూరిటీ ల్యాబ్ గుర్తించిందని అమ్నెస్టీ తెలిపింది. కొన్ని నెలల తర్వాత కొత్తగా వాణిజ్య స్పైవేర్ వ్యవస్థను కొనుగోలు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ స్పందించలేదు. రాజకీయ ప్రత్యర్థులు, పాత్రికేయులు, హక్కుల కార్యకర్తలపై నిఘా కోసం ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందంటూ 2021లో ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని కేంద్రం తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

ఆనాడే హెచ్చరికలు

ప్రభుత్వ ప్రేరేపిత వ్యక్తులు లక్ష్యంగా ఎంచుకున్న ఐఫోన్ వినియోగదారులకు ఆపిల్ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో వరదరాజన్, మంగ్నాలేతోపాటు భారత్‌లోని పలువురు పాత్రికేయులు, ప్రతిపక్ష నేతలకు హెచ్చరిక నోటిఫికేషన్లు వచ్చాయి. అదానీ గ్రూపును తరచుగా విమర్శించే తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, అదానీపై కథనం విషయంలో మంగ్నాలేతో కలిసి పనిచేసిన ఒసిసిఆర్‌పి పాత్రికేయుడు రవి నాయర్ ఈ విషయంపై బాహాటంగానే గళం విప్పారు. కొందరు భారతీయ రాజకీయ నాయకుల ఫోన్లను పరిశీలించిన న్యూయార్క్ సెక్యూరిటీ సంస్థ 'ఐవెరిఫై' కూడా ఈ ఆరోపణలు వాస్తవమేనని ధ్రువీకరించింది.

స్పైవేర్ అంటే...

ఇజ్రాయిల్ సంస్థ ఎన్‌ఎస్‌ఓ గ్రూప్ తాను రూపొందించిన పెగాసస్ స్పైవేర్‌ను ప్రపంచంలోని పలు దేశాల ప్రభుత్వాలకు విక్రయించింది. దీనిని ఎవరి ఐఫోన్‌లో అమరుస్తారో వారు పంపే ఫోన్ సందేశాలు, ఈ-మెయిల్స్, ఫొటోలు చూడవచ్చు. ఫోన్ సంభాషణలను సైతం వినవచ్చు. ఆయా వ్యక్తులు ఎక్కడ ఉన్నదీ తెలుసుకోవచ్చు. ఆ వ్యక్తుల చిత్రాలను కెమేరాలో నిక్షిప్తం చేయవచ్చు.

మావో ఆలోచనలే నేటికీ చైనాకు మార్గదర్శకాలు

- 139 జయంతి వేడుకలో జిన్‌పింగ్

చైనా విప్లవ నేత మావోకు నివాళులర్పిస్తున్న చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, దేశా ధ్యక్షుడు సీ జిన్‌పింగ్, ఇతర నేతలు.

బీజింగ్ : విప్లవనాయకులు మావో జెడాంగ్ ఆలోచనలే నేటికీ చైనాకు మార్గదర్శకాలు అని ఆ దేశ అధ్యక్షులు జిన్‌పింగ్ స్పష్టం చేశారు. మావో జెడాంగ్ 130వ జయంతి సందర్భంగా చైనా కమ్యూనిస్టు పార్టీ (సిపిసి) సెంట్రల్ కమిటీ గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో సింపోజియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్‌పింగ్ మాట్లాడుతూ మావో జెడాంగ్ ఆలోచనలు పార్టీకి, దేశానికి అమూల్యమైన సంపదని అన్నారు. మావో జీవితమంతా దేశశ్రేయస్సు, పునరుజ్జీవనం, ప్రజాల ఆనందానికి అంకితం అయిందని తెలిపారు. మావో స్ఫూర్తి భావితరాలకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. మన నూతన ప్రయాణంలో మావో లక్ష్యాలను ఎప్పటికీ మరిచిపోకూడదని అన్నారు. మార్క్సిజాన్ని చైనాకు అనుకూలంగా మార్చడంలో మావో ప్రాధాన్యతను గుర్తు చేశారు. అధునాతన సోషలిస్ట్ వ్యవస్థను స్థాపించడంలోనూ, అజేయమైన చైనా ప్రజల సైన్యం యొక్క కొత్త నమూనాను స్థాపించడంలో మావో కీలకపాత్ర పోషించారని అన్నారు. చైనా దేశానికి, చైనా ప్రజలకు మావో చెరగని చారిత్రాత్మక సేవలను అందించారని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రయంలో సిపిసి సెంట్రల్ కమిటీ పొలిటికల్ బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యులు లి కియాంగ్, జావో లెజి, వాంగ్ హునింగ్, డింగ్ జుక్సియాంగ్, లి జి, వైస్ ప్రెసిడెంట్ హాన్ జెంగ్ సింపోజియమ్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సిపిసి సెంట్రల్ కమిటీ పొలిటికల్ బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యులు కై క్వి అధ్యక్షత వహించారు.

HDFC BANK

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

బ్రాంచ్: 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, 59ఎ-1-5/1, మారిస్ స్టెల్లా కాలేజి పక్కన, విజయవాడ -520008, ఫోన్ నెం.0866- 2429130,
రిజిష్టర్డ్ కార్యాలయం:హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (పడమర), ముంబై - 400013
CIN L65920MH1994PLC080618 వెబ్ సైట్ : www.hdfcbank.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా కాలమ్(ఎ)లో సూచించబడిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జీచేయబడిన కాలమ్ (సి)లో వివరించబడిన దిగువనీయబడిన స్థిర ఆస్తి (ఆస్తులు) హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ **(17 మార్చి 2023 ఆర్డర్ ప్రకారం గౌరవనీయమైన ఎన్‌సిఎల్‌టి-ముంబై ద్వారా ఆమోదించబడిన విలీన పథకం ద్వారా గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది) (హెచ్‌డిఎఫ్‌సి)** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్(డి)లో తెలిపిన విధంగా నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనత చేపట్టబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే స్థితి"** లో విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) లేదా, 2002 యొక్క రూల్ 8(6) క్రింద కాలమ్ (ఎ) లో సూచించిన ఋణగ్రహీత / తనఖా ఋణగ్రహీత(లు) / సంబంధిత ఋణగ్రహీత(లు) / తనఖా ఋణగ్రహీత(ల) (మరణించినందున) యొక్క చట్టబద్ధ వారసులు చట్టబద్ధ ప్రతినిధులు (తెల్సిన లేదా తెలియని వారైన), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(ల) కు సందర్భాన్ని బట్టి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు హెచ్‌డిఎఫ్‌సి సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.HDFCBANK.com** లో ఇవ్వబడిన లింకును చూడండి.

(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)	(ఎఫ్)	(జి)	(హెచ్)	(ఐ)
ఋణగ్రహీత / తనఖా ఋణగ్రహీత(లు) / సంబంధిత ఋణగ్రహీత(లు) / తనఖా ఋణగ్రహీత(ల) (మరణించినందున) యొక్క చట్టబద్ధ వారసులు చట్టబద్ధ ప్రతినిధులు (తెల్సిన లేదా తెలియని వారైన), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(ల) పేర్లు	రాబట్టుకోవల్సిన బకాయి (హామీగల ఋణం) (రూ.)*	స్థిరాస్తి / హామీగల ఆస్తి వివరము (1 చ.మీ. 10.76 చ.అ.లకు సమానం)	స్వాధీనత రకం	రిజర్వు ధర రూ.	ధరావతు రూ.	వేలం తేది మరియు సమయం	తనిఖీ తేది	బిడ్లు సమర్పించుటకు చివరి తేది
చిత్తజల్లు సతీష్‌కుమార్ (ఋణగ్రహీత)	తేది. 30 -నవంబర్ - 2021* నాటికి రూ.47,84,131/- (అక్షరాల నలభై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల నూట ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)	మంగళగిరి యస్‌ఆర్‌ఓ, గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామం మరియు పంచాయితీ వద్ద సర్వే నెం. 81/1 లో (ఎ.0.58 సెంట్లు మొత్తం ఏరియాలో ఎ.0.58 సెంట్లు) మరియు సర్వే నెం.81/2 లో (ఎ.0.28 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.58 సెంట్లు) మొత్తం ఎ.0.56 సెంట్లు లేదా 2710.4 చ.గ.లలోని "సివిమ్ హెబిటేట్" నందు 1645 చ.అ.లు మొత్తం ఏరియాలో 68 చ.గ.లు లేదా 57.12 చ.మీ.లు అవిభాజ్యపు వాటా భూమితో, 1220 చ.అ్లలు ప్లింత్ ఏరియా, 305 చ.అ.లు కామన్ ఏరియాలు మరియు 120 ... లు ద్విచక్ర & కార్ పార్కింగ్ ఏరియాలతో నాల్గవ అంతస్థులోని నెం.406తో గల రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్థినకు **హద్దులు : తూర్పు** : షేక్ మొహబ్బద్ షరీఫ్ గారికి చెందిన భూమి, **దక్షిణం** : గుత్తెన రాధాకృష్ణ గారికి చెందిన భూమి, **పడమర** : కొలనుకొండఇప్పటం ఇరిగేషన్ పంట కాలువ రోడ్డు, **ఉత్తరం** : ఎమ్.నారాయణ మూర్తి & చిట్టూరి బాబ్జి గారికి చెందిన భూమి & 40' వెడల్పు రోడ్డు. **సివిమ్ హేబిమేట్ నందు నాల్గవ అంతస్థులోని ఫ్లాటు నెం.406 నకు హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై. **సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ఎ. ప్రవీణ్ కుమార్, ఫోన్ : 80354 22669**	భౌతిక	రూ. 45,00,000/- (అక్షరాల నలభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 4,50,000/- (అక్షరాల నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	తేది.02 ఫిబ్రవరి 2024 ఉ॥ గం॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు (అమ్మకం ముగిసేంతవరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపు)	తేది.22 జనవరి 2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ గం॥ 04.00 ల వరకు	తేది.01 ఫిబ్రవరి 2024 సా॥ గం॥ 05.15 ని॥ల వరకు
న్యూఢిల్లీ : వెట్టిచాకిరీ చేస్తున్న బాల కార్మికులకు విముక్తి కలిగించి వారికి పునరావాసం కల్పించేందుకు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాన్ని 2021లో విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ఓ పథకంలో విలీనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండానే నిర్ణయం తీసుకున్నారని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తప్పుపట్టింది. విలీనంపై రాష్ట్రాలను సంప్రదించకపోవడంతో వాటిపై ఆర్థిక భారం పెరిగిందని తెలిపింది. విలీనం చేసిన తీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. విలీన ప్రక్రియ క్షేత్ర స్థాయిలో గందరగోళానికి తావిచ్చిందని, ఫలితంగా జాతీయ బాల కార్మికుల ప్రాజెక్ట్ (ఎన్‌సిఎల్‌పి) అమలు పేలవంగా ఉన్నదని 'బాల కార్మికులపై జాతీయ విధానం : ఓ అంచనా' పేరిట స్టాండింగ్ కమిటీ రూపొందించిన నివేదిక వివరించింది. బాల కార్మికులను గుర్తించడం, వారిని రక్షించడం, పాఠశాలలకు పంపడం ఈ ప్రాజెక్ట్ ఉద్దేశం. విలీనానికి ముందు అంటే 2017-18లో ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చుతో పోలిస్తే విలీనం తర్వాత 2020-21, 2022-23లో పెట్టిన వ్యయం ఐదో వంతు కూడా లేదని నివేదిక ఎత్తిచూపింది. కోవిడ్ సమయంలో...అంటే 2021-22లో పెట్టిన ఖర్చులో కూడా సగం కంటే తక్కువేనని తెలిపింది. కార్మిక, విద్యా శాఖల మధ్య సమన్వయం లేకపోవడం పథకం అమలుకు శాపంగా మారిందని వ్యాఖ్యానించింది.

ఇడి చార్జిషీటులో ప్రియాంక గాంధీ పేరు..

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ పేరు మొదటిసారి విచారణ సంస్థ చార్జిషీటులోకి ఎక్కింది. హర్యానాలో ఐదు ఎకరాల భూమి కొనుగోలు, అమ్మకాల ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) చార్జిషీటులో పేరు నమోదు చేసినట్లు సంబంధిత వర్గాలు గురువారం తెలిపాయి. ఈ చార్జిషీటులో ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరు కూడా ఉందని, ఎవరినీ నిందితులుగా పేర్కొనలేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఎన్‌ఆర్‌ఐ వ్యాపారవేత్త సిసి.థంపి, భారత సంతతికి చెందిన బ్రిటన్ వ్యక్తి సుమిత్ చంద్రా పేరును కూడా చేర్చినట్లు తెలిపారు. అధికారిక రహస్యాల చట్టంతో పాటు ఇతర చట్టాలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న, పరారీలో ఉన్న ఆయుధాల వ్యాపారి సంజయ్ భండారీ పేరును కూడా చేర్చినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం

● సుంకర పద్మశ్రీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ అన్నారు. గురువారం ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆమె ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీని వలిదివెళ్లిన నాయకులందరూ తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. ఘర్ వాపస్ నినాదంతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

51 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటే లక్ష్యం

విద్యుత్ సంస్థల డైరీలు ఆవిష్కరణ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 51 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటే లక్ష్యంగా పనిచేయాలని విద్యుత్ సిబ్బందికి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. విద్యుత్ వినియోగం 200 యూనిట్లు దాటిన గృహ వినియోగదారులకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రక్రియను ఈ ఏడాది ప్రారంభించామని అన్నారు. వచ్చే ఏడాదిలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎపిసిపిడిసిఎల్ వార్షికోత్సవంతోపాటు విద్యుత్ సంస్థల డైరీల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం విజయవాడలో జరిగింది. ఎపిసిపిడిసిఎల్ సిఎమ్‌డి కె సంతోష్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విజయానంద్ మాట్లాడారు. విద్యుత్ సంస్థల్లో రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డిఎస్‌ఎస్) కింద రూ.13 వేలకోట్ల పనులు జరుగుతున్నాయని, వీటిని కూడా వచ్చే ఏడాదిలో పూర్తిచేయాలని చెప్పారు. విద్యుత్ సంస్థల నష్టాలు గతంతో పోలిస్తే తగ్గాయని తెలిపారు. నాలుగేళ్లలో 33/11 కెవి సబ్‌స్టేషన్లు 484 కొత్తగా ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో 12 స్టేషన్లు పూర్తిచేశామని చెప్పారు. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌తో పాటు విజయవాడ థర్మల్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల యూనిట్లను ప్రారంభించామని చెప్పారు. తద్వారా 35-40 మిలియన్ యూనిట్ల విద్యుత్ అదనంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలో పోలవరం, లోయర్ సీలేరులో కూడా విద్యుదుత్పత్తి అందుబాటులోకి వస్తుందన్నారు. దీనివల్ల ఎపి జెన్‌కో 10గిగా వాట్లను దాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జెన్‌కో, నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ జాయింట్ వెంచర్ ద్వారా 6వేల మెగావాట్ల విద్యుదుత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్, ఎపిఎస్‌పిసిఎల్ ఎమ్‌డి కమలాకర్ బాబు పాల్గొన్నారు.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION
OA No. 1078 of 2023

Between:
Karur Vysya bank Ltd.,
Governorpet Branch, Vijayawada, Rep by its Manager ... Applicant
And :
M/s Vellamkonda Neeraj and two others ...Defendants
To
Defendant Names
1. Sri Vallamkonda Neeraj, S/o late Rama Mohana Rao, D.No.1-3/27-9/6, Muvvalavari Street, Bharat Gas Godown, Vidyadharapuram, Vijayawada-520012.
2. Sri Vallamkonda Krishna Kanth, S/o late Rama Mohana Rao, D.No.1-3/27-9/6, Muvvalavari Street, Bharat Gas Godown, Vidyadharapuram, Vijayawada-520012.
3. Smt Vallamkonda Suneetha, W/o late Rama Mohana Rao, D.No.1-3/27-9/6, Muvvalavari Street, Bharat Gas Godown, Vidyadharapuram, Vijayawada-520012.

Whereas, **OA.No. 1078/2023** was listed before the Hon'ble Presiding Officer/ Registrar on **18.01.2024.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application Under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.1,88,74,922/-**

In accordance with sub-Section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-

i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) you are restrained from dealing with or assets disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such, sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **18.01.2024 at 10:30 a.m** failing which the application shall be heard and decided in your absence.

As per the orders of the tribunals

Signature of the Officer
Authorised to issue summons

HDFC BANK
We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
6-3-246 & 6-3-244/ఎ, 6వ అంతస్తు, రోక్సాన పల్లాడియం, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500034

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు - 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం

వీరికి
1.ముద్దన వెంకట రమణ (దరఖాస్తుదారు), తండ్రి : వెంకట సుబ్బారావు, # ఫ్లాట్ నెం. 191, 5 అంతస్తు, ఫ్లాట్ నెం. శివ సాయి ఎన్‌క్లేవ్, నాగార్జున నగర్, విజయవాడ మండలం, కృష్ణా జిల్లా, విజయవాడ-520008.
2.ముద్దన భార్గవి, (సహ-దరఖాస్తుదారు), భర్త : ముద్దన వెంకట రమణ, # ఫ్లాట్ నెం. 191,5 అంతస్తు, ఫ్లాట్ నెం. శివ సాయి ఎన్‌క్లేవ్, నాగార్జున నగర్, విజయవాడ మండలం, కృష్ణా జిల్లా, విజయవాడ-520008.
3.కొల్లా రమేష్ (హామీదారు), తండ్రి : వెంకటేశ్వర రావు, డి.నెం. 59-6-3ఎ, రామచంద్ర రావు రోడ్, గాయత్రి నగర్, విజయవాడ మండలం, కృష్ణా జిల్లా, విజయవాడ-520008.
శ్రీ/శ్రీమతి

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ వారు ఆస్తిపై మంజూరు చేసిన బకాయి **రూ.92,76,753.00/-(అక్షరాలా తొంభై రెండు లక్షల డెబ్భై ఆరు వేల ఏడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)** మరియు **24-07-2023 నుండి** భవిష్య వడ్డీతో సహా బ్యాంకు వారికి బాకీ ఉన్నారు. మా అనేక విన్నపాల తదుపరి కూడా, మీరు మీ అకౌంట్‌లో బాకీ వున్న సొమ్ములో ఏ విధమైనా చెల్లింపులు చేయలేదు. ఆర్.బి.ఐ మార్గదర్శకత్వాల ప్రకారం బ్యాంక్ వారి బాకీలను తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున సదరు ఖాతా **తేది.01.04.2022** న ఎన్.పి.ఎ అకౌంట్‌గా నిర్దేశించబడింది. **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు లిమిటెడ్** అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్‌లోని ప్రొవిజన్స్ క్రింద పై తెలుపబడిన యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద అధికారాలను వినియోగిస్తూ మీరు బాకీ వున్న **92,76,753.00/-(అక్షరాలా తొంభై రెండు లక్షల డెబ్భై ఆరు వేల ఏడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)**తో పాటు తదుపరి వడ్డీలను మరియు ఖర్చులను నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.25.07.2023**న నోటీసును జారీచేసియున్నాను. మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే బ్యాంకువారు పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తమకు సంక్రమించిన పూర్తి హక్కులను లేదా ఏవైనా హక్కులను వినియోగిస్తారు. వాటిలో క్రింద తెలుపబడిన ఆస్తులను మీరు బ్యాంకుకు కల్పించినటువంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌పై తగు చర్యలు కూడా కలిగివుంటాయి.

ఆస్తి వివరాలు

ఒంగోలు సబ్-రిజిస్ట్రీ, ఒంగోలు టౌన్, బైపాస్ పడమర వైపు, ఒంగోలు మున్సిపల్ పరిధిలో, ఒంగోలు రూరల్, ఎస్ నెం.237/1లో మొత్తం 2108 6/9 చ॥గ॥ల విస్తీర్ణంలో 56 చ॥గ॥లు లేదా 48.72 చ॥మీ॥లు కుదించబడిన తరువాత విస్తీర్ణం 559 6/9 చ॥గ॥లు రోడ్ వైపుగా మొత్తం విస్తీర్ణం 1549 చ॥గ॥ల ఖాళీ స్థలం అందుగల అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా హద్దులు (సమీప డోర్ నెం.7-294/2), **తూర్పు** : గోరంట్ల వాణి గారి ఆస్తి, **దక్షిణం** : భువనాల వెంకటేశ్వర రెడ్డి మరియు సోదరులు మరియు తన్నీరు రాజ్యలక్ష్మి గారి ఆస్తి, **పడమర** : తిరుమల రాజు గారి ఆస్తి, **ఉత్తరం** : డొంక (సుజాత నగర్ రోడ్).
ఫ్లింత్ ఏరియా 2012 చ॥అ॥ల నందు ఉన్న **"వి.కె.బి ఎన్‌క్లేవ్",** మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.101 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : వరండా, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

మీరు వాస్తవంగా నివసించే చిరునామా / వ్యాపారాన్ని సాగించే/లాభం కోసం వ్యక్తిగతంగా పనిచేసే చిరునామాకు **తేది25.07.2023** న పంపిన నోటీసు అందనందున/ తిరిగి వచ్చినందున సదరు నోటీసు అందినవారికి / అందనివారికి కూడా పత్రికా ప్రకటన ద్వారా మేము ఈ నోటీసు ప్రచురించక తప్పడం లేదు. పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై తెలుబడిన బాకీ మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించవలెను. లేని యెడల సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం అన్ని లేదా ఏవైనా చర్యలు తీసికొందురు. అంతేకాక పై చట్టంలోని సెక్షన్ 13(13) లోని నిబంధనల ప్రకారం మీరు పై తెలుపబడిన కుదవ పెట్టబడిన ఆస్తులను అమ్మడం, లీజు లేదా ఇతర విధాలుగా ఎవ్వరికీ బదిలీ చెయ్యరాదని ఈ నోటీసు ద్వారా తెలియజేయుచున్నాము.

ప్రదేశం : విజయవాడ
తేది : 28.12.2023
సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION
OA No. 1079 ofx 2023

Between:
Karur Vysya bank Ltd.,
Satyanarayanapuram Branch, Vijayawada, Rep by its Manager ... Applicant
And :
M/s Sri Krishna Enterprises, Rep by its Sole Proprietrix Mrs Kothamasu Venkata Naga Krishna Kumari W/o Koppuravuri Avinash and two others ...Defendants
To
Defendant No.1 : M/s Sri Krishna Enterprises Rep by its proprietrix Kothamasu Venkata Naga Krishna Kumari W/o Koppuravuri Avinash, Hindu, Aged about 34 Years, R/o Door No.7-3-28, Pillamarrivari Street, Ganganammapeta, Tenali, Guntur District-522201.
Defendant No.2 : Koppuravuri Avinash, S/o K Satyanarayana, Hindu, Aged about 35 Years, R/o Door No.3-1/214/21, Opp. RTC Depot, Kamakoti Nagar, Vidyadharapuram, Vijayawada-520012.
Defendant No.3 : Kothamasu Venkata Subbaiah, S/o K Subba Rao, Hindu, Aged about 63 Years, R/o Door No.6-2-35, Bandlamurivari Street, Gangampeta, Tenali-522201, Guntur District.

Whereas, **OA.No.1079/2023** was listed before the Hon'ble Presiding Officer/Registrar on **18.01.2024.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application Under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.1,11,12,663/-**

In accordance with sub-Section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-

i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) you are restrained from dealing with or assets disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such, sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **18.01.2024 at 10:30 a.m** failing which the application shall be heard and decided in your absence.

As per the orders of the tribunals

Signature of the Officer
Authorised to issue summons

HDFC BANK
We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
6-3-246 & 6-3-244/ఎ, 6వ అంతస్తు, రోక్సాన పల్లాడియం, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు - 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం

వీరికి
1.శ్రీ వెంకటేశ్వర ఫౌల్ట్రీ ఫారమ్స్ (దరఖాస్తుదారు), డి.నెం.193, ముక్కొల్లుపాడు, నూజివీడు మండలం, కృష్ణా జిల్లా-521201. **2.ప్రేమ్ కుమార్ కనకమేడల, తండ్రి : వెంకటేశ్వర రావు కనకమేడల (హామీదారు),** డి.నెం.1-18, ముక్కొల్లుపాడు, నూజివీడు మండలం, కృష్ణా జిల్లా-521201. **3. హనుమంత రావు సూరపనేని, తండ్రి : వెంకట రామారావు సూరపనేని, (హామీదారు),** ఇ.నెం.1-57, గంగమ్మ గుడి వీధి బజార్, గరికపర్రు, తొట్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521201. **4.సీతాదేవి సూరపనేని, భర్త : హనుమంత రావు సూరపనేని (హామీదారు),** ఇ. నెం. 1-57, గంగమ్మ గుడి వీధి బజార్, గరికపర్రు, తొట్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521201. **5.నిర్మల కుమారి సూరపనేని, భర్త : రాజేంద్ర, (హామీదారు),** ఇ. నెం. 3-34, ఓసి కాలనీ, పెనమకూరు, తోట్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521201.
శ్రీ/శ్రీమతి

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ వారు ఆస్తిపై మంజూరు చేసిన బకాయి **రూ.5,08,19,510.43/-(అక్షరాలా ఐదు కోట్ల ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల పది రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** మరియు **09-07-2023 నుండి** భవిష్య వడ్డీతో సహా బ్యాంకు వారికి బాకీ ఉన్నారు. మా అనేక విన్నపాల తదుపరి కూడా, మీరు మీ అకౌంట్‌లో బాకీ వున్న సొమ్ములో ఏ విధమైనా చెల్లింపులు చేయలేదు. ఆర్.బి.ఐ మార్గదర్శకత్వాల ప్రకారం బ్యాంక్ వారి బాకీలను తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున సదరు ఖాతా **తేది.20.03.2023** న ఎన్.పి.ఎ అకౌంట్‌గా నిర్దేశించబడింది. **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు లిమిటెడ్** అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్‌లోని ప్రొవిజన్స్ క్రింద పై తెలుపబడిన యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద అధికారాలను వినియోగిస్తూ మీరు బాకీ వున్న **5,08,19,510.43/-(అక్షరాలా ఐదు కోట్ల ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల పది రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** తో పాటు తదుపరి వడ్డీలను మరియు ఖర్చులను నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.11.07.2023**న నోటీసును జారీచేసియున్నాను. మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే బ్యాంకువారు పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తమకు సంక్రమించిన పూర్తి హక్కులను లేదా ఏవైనా హక్కులను వినియోగిస్తారు. వాటిలో క్రింద తెలుపబడిన ఆస్తులను మీరు బ్యాంకుకు కల్పించినటువంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌పై తగు చర్యలు కూడా కలిగివుంటాయి.

ఆస్తి వివరాలు

ఐటమ్ నెం.1: కృష్ణా జిల్లా, నూజివీడు (మండలం) & ఎస్ఆర్ఓ, ముక్కొల్లుపాడు గ్రామం, ఆర్ఎస్ నెం.193 (ఆర్ఎస్ నెం.193 ఉప విభజన 193/1)లో, డి.నెం.1-18 వద్ద ఉన్న మొత్తం ఎ.4.49 సెంట్లు (2173.6 చ॥గ॥లు) ఎసిసి ఫ్లింత్ ఏరియా 4000 చ॥మీ॥లు (ఫౌల్ట్రీ ఫారం) యావత్తు ఆస్తి **కె. ప్రేమ్ కుమార్** గారి పేరున ఉన్నది. డాక్యుమెంట్ నెం.4684/1998 ప్రకారం **హద్దులు : తూర్పు** : ఎమ్ కమలమ్మ గారి భూమి, **దక్షిణం** : ఎన్ నారాయణ గారు అమ్మిన భూమి, **పడమర** : ఎన్ నిర్మల గారు అమ్మిన భూమి, **ఉత్తరం** : ఎమ్ కమలమ్మ & ఇతరులు భూమి.
ఐటమ్ నెం.2: కృష్ణా జిల్లా, నూజివీడు (మండలం) & ఎస్ఆర్ఓ, ముక్కొల్లుపాడు గ్రామం, ఆర్ఎస్ నెం.201 (ఆర్ఎస్ నెం.201 ఉప విభజన 201/1)లో, డి.నెం.1-18 వద్ద ఉన్న మొత్తం ఎ.3.50 సెంట్లు (16940 చ॥గ॥లు) ఎసిసి ఫ్లింత్ ఏరియా 2000 చ॥మీ॥లు (ఫౌల్ట్రీ ఫారం) యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.683/1999 ప్రకారం **హద్దులు : తూర్పు** : కె.ద్రౌపతి మరియు కె రాజేశ్వరి గార్ల మామిడి తోట, **దక్షిణం** : టి.బేబి సరోజిని గారి మామిడి తోట, **పడమర** : ఆర్ & బి రోడ్, **ఉత్తరం** : అమ్మకందారుని మామిడి తోట.
ఐటమ్ నెం.3: కృష్ణా జిల్లా, నూజివీడు (మండలం) & ఎస్ఆర్ఓ, ముక్కొల్లుపాడు గ్రామం, ఆర్ఎస్ నెం.200/1 లో, డి.నెం.1-18 వద్ద ఉన్న మొత్తం ఎ.2.17 సెంట్లు (10502.8 చ॥గ॥లు) ఎసిసి ఫ్లింత్ ఏరియా 2000 చ॥మీ॥లు (ఫౌల్ట్రీ ఫారం) యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 3092/2021 ప్రకారం **శ్రీ హనుమంత రావు @ ముక్కొల్లుపాడు** గారి పేరున ఉన్నది. **హద్దులు: తూర్పు** : కె.కమల కుమారి గారి భూమి **దక్షిణం** : కె. ప్రేమ్ కుమార్ గారి భూమి, **పడమర** : ఆర్ & బి రోడ్, **ఉత్తరం** : కె. ప్రేమ్ కుమార్ గారి భూమి.
ఐటమ్ నెం.4 : కృష్ణా జిల్లా, నూజివీడు (మండలం) & ఎస్ఆర్ఓ, ముక్కొల్లుపాడు గ్రామం, ఆర్ఎస్ నెం.200/2 లో, డి.నెం.1-18 వద్ద ఉన్న మొత్తం ఎ.2.04 సెంట్లు (9873.6 చ॥గ॥లు) ఎసిసి ఫ్లింత్ ఏరియా 2000 చ॥మీ॥లు (ఫౌల్ట్రీ ఫారం) యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.4337/2021 ప్రకారం ఆస్తి **హద్దులు: తూర్పు** : పి.సరోజనమ్మ గారి భూమి **దక్షిణం** : కె. ప్రేమ్ కుమార్ గారి భూమి, **పడమర** : అమ్మకందారుని భూమి, **ఉత్తరం** : కె. ద్రౌపతమ్మ మరియు కె సీతా రాంబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.5 : కృష్ణా జిల్లా, నూజివీడు (మండలం) & ఎస్ఆర్ఓ, ముక్కొల్లుపాడు గ్రామం, ఆర్ఎస్ నెం.193 లో, డి.నెం.1-18 వద్ద ఉన్న మొత్తం ఎ.0.36 సెంట్లు (1742.4 చ॥గ॥లు) ఎసిసి ఫ్లింత్ ఏరియా 300 చ॥మీ॥లు (ఫౌల్ట్రీ ఫారం) యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.4685/1998 ప్రకారం ఆస్తి **హద్దులు: తూర్పు** : కె. ప్రేమ్ కుమార్ గారి భూమి, **పడమర** : రోడ్ మార్జిన్ మరియు డ్రైన్, **ఉత్తరం** : రోడ్ మార్జిన్ మరియు టి. బేబి సరోజిని గారి భూమి, **దక్షిణం** : ఎన్ నారాయణ గారి అమ్మిన భూమి.
ఐటమ్ నెం.6 : కృష్ణా జిల్లా, వుయ్యూరు ఎస్ఆర్ఓ, గరికపర్రు పంచాయితీ & గ్రామం, ఆర్ఎస్ నెం.105/20 లో, ఉన్న 388 చ॥గ॥లు యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 1778/1991 ప్రకారం ఆస్తి **హద్దులు: తూర్పు** : పి.సుబ్రమణ్యం గారి భూమి **దక్షిణం** : పంచాయితీ రోడ్, **పడమర** : ఉమ్మడి నడక దారి, ఎస్ విష్ణు వర్ధన రావు, **ఉత్తరం** : ఆర్ఎస్ నెం.105/20లోని 221 చ॥గ॥లు.
ఐటమ్ నెం.7 : కృష్ణా జిల్లా, వుయ్యూరు ఎస్ఆర్ఓ, గరికపర్రు పంచాయితీ & గ్రామం, ఆర్ఎస్ నెం.105/18, 19 లో, ఉన్న ఎ.04 1/2 (217.8 చ॥గ॥లు) యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 849/1993 ప్రకారం **ఎస్.నిర్మల** గారి పేరున ఉన్నది.**హద్దులు: తూర్పు** : పి.సుబ్రమణ్యం గారి భూమి **దక్షిణం** : ఐటమ్ నెం.1 **పడమర** : ఉమ్మడి నడక దారి, ఎస్ విష్ణు వర్ధన రావు, **ఉత్తరం** : అమ్మకం దారుని ఐటమ్.
ఐటమ్ నెం.8 : కృష్ణా జిల్లా, వుయ్యూరు ఎస్ఆర్ఓ, గరికపర్రు పంచాయితీ & గ్రామం, ఆర్ఎస్ నెం.105/18, 19 లో, ఉన్న ఎ.04 1/2 (217.8 చ॥గ॥లు) యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 849/1993 ప్రకారం **ఎస్.నిర్మల** గారి పేరున ఉన్నది.**హద్దులు: తూర్పు** : జిల్లా పరిషత్ రోడ్ మార్జిన్, **దక్షిణం** : ఎస్.టి రామారావు గారి భూమి మరియు అమ్మకందారుని భూమి **పడమర** : ఉమ్మడి నడక దారి, ఎస్ విష్ణు వర్ధన రావు మరియు సుబ్బారావు, **ఉత్తరం** : అమ్మకం దారుని భూమి.

మీరు వాస్తవంగా నివసించే చిరునామా / వ్యాపారాన్ని సాగించే/లాభం కోసం వ్యక్తిగతంగా పనిచేసే చిరునామాకు **తేది.11.07.2023** న పంపిన నోటీసు అందనందున/ తిరిగి వచ్చినందున సదరు నోటీసు అందినవారికి / అందనివారికి కూడా పత్రికా ప్రకటన ద్వారా మేము ఈ నోటీసు ప్రచురించక తప్పడం లేదు. పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై తెలుబడిన బాకీ మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించవలెను. లేని యెడల సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం అన్ని లేదా ఏవైనా చర్యలు తీసికొందురు. అంతేకాక పై చట్టంలోని సెక్షన్ 13(13) లోని నిబంధనల ప్రకారం మీరు పై తెలుపబడిన కుదవ పెట్టబడిన ఆస్తులను అమ్మడం, లీజు లేదా ఇతర విధాలుగా ఎవ్వరికీ బదిలీ చెయ్యరాదని ఈ నోటీసు ద్వారా తెలియజేయుచున్నాము.

ప్రదేశం : విజయవాడ, తేది : 28.12.2023
సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, విజయవాడ-520010. సెల్ నెం. 9326716091.

ఇ.వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **బెంజ్ సర్కిల్ శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **బెంజ్ సర్కిల్ శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్దతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది. 11-01-2024 **ధరావత్తు చెల్లించుటకు ఆఖరి తేది. 10-01-2024**

1) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ మాజేటి శివ సుబ్రహ్మణ్యం (ఋణగ్రహీత),** తండ్రి: శేషు నారాయణ, **2) శ్రీమతి మాజేటి నాగలక్ష్మీ (సహ-ఋణగ్రహీత),** భర్త: యం.శివ సుబ్రహ్మణ్యం, 31-7-13బి, గోగినేని వారి వీధి, మారుతి నగర్, మాచవరం, ఏలూరు రోడ్డు, విజయవాడ-520004. & ఫ్లాట్ నెం.401, 3వ అంతస్తు, అయ్యప్ప నగర్, చిన్నఅవుట్ పల్లి, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. **3)** శ్రీ మాజేటి శివ సుబ్రహ్మణ్యం గారికి చెందిన చట్టరిత్యా వారసులకు కూడ వర్తించును.
ఆస్తి వివరములు: సదరు 895.4 చ॥గ॥ల స్థిరాస్తి స్థలములో నిర్మించబడుచున్న అయ్యప్ప టవర్స్ అను పేరు గల అపార్ట్‌మెంట్ నందలి మీకు విక్రయించిన థర్డ్ ఫ్లోరులో అసంపూర్తిగా నిర్మించబడిన 2 బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.1 రు దాఖలా అపార్ట్‌మెంటు కట్టడములకు హద్దులు: **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** థర్డ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం.2 మరియు కారిడార్, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై. యీ నాలుగు హద్దుల మధ్య 936 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 200 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 125 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా అన్ని సులభ హక్కులతో కలదు.
ది.01-06-2022 నాటికి **రూ॥ 6,56,552.89** పై (అక్షరాల ఆరు లక్షల యాభై ఆరు వేల ఐదు వందల యాభై రెండు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 13,50,000/- **ధరావత్తు ధర రూ.1,35,000/-**

2) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, ఫ్లాట్ నెం.యస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సి, యస్.బి.ఐ రోడ్డు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.
స్థిరాస్థి వివరములు: కృష్ణాజిల్లా-521105, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్, యస్.బి.ఐ రోడ్డు, ఆర్.యస్.నెం.185/1ఏ & 186/1ఏ, మొత్తం 639 చ॥గ॥లలో 72 చ॥గ॥ల అవిభాజ్య వాటా, 1149 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 191 చ॥అ॥ల ఉమ్మడి ఏరియా గల శ్రీ సాయి రెసిడెన్సి 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.యస్-1 శ్రీ పసుమర్తి రాజేష్ గారికి చెందినది దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టూ స్కై & ఫ్లాట్ నెం.యస్-2, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్ & ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై.
ది. 31-03-2021 నాటికి **రూ॥ 19,80,992.36** పై (పంతొమ్మిది లక్షల ఎనభై వేల తొమ్మిది వందల తొంభై రెండు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 15,84,000/- **ధరావత్తు ధర రూ. 1,58,400/-**

3) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ వి.వినోద్ కుమార్, తండ్రి: వి.బి.పద్మనాభన్,** డి.నెం.70-12-11/1ఎ, మారుతి టవర్స్, 1వ ఫ్లోర్, రామస్వామి నగర్, పటమట, విజయవాడ-10. **శ్రీ వి.వినోద్ కుమార్, తండ్రి: వి.బి.పద్మనాభన్,** ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1, 1వఫ్లోర్, జిపిఆర్ టవర్స్, నందమూరి ప్రసాద్ వీధి, ప్రసాదంపాడు, విజయవాడ-521108. **2) శ్రీమతి శాంతి రాజ్యలక్ష్మి, భర్త:వి వినోద్‌కుమార్,** డి.నెం.70-12-11/1ఎ, మారుతి టవర్స్, 1వ ఫ్లోర్, రామస్వామి నగర్, పటమట, విజయవాడ-10. **శ్రీమతి శాంతి రాజ్యలక్ష్మి, భర్త:వి వినోద్‌కుమార్,** ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1, 1వఫ్లోర్, జిపిఆర్ టవర్స్, నందమూరి ప్రసాద్ వీధి, ప్రసాదంపాడు, విజయవాడ-521108.
స్థిరాస్థి వివరములు: విజయవాడ-521108, ప్రసాదంపాడు, నందమూరి ప్రసాద్ వీధి, జిపిఆర్ టవర్స్ నందు 1070 చ॥అ॥ల (ఫ్లింత్ ఏరియా 920 చ॥అ॥లు, కామన్ ఏరియా 50 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు) భూమి మరియు భవనముతో గల 1వ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం ఎఫ్-1తో కూడిన ఆస్థినకు **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై.
ది.01-01-2020 నాటికి **రూ॥ 24,02,099.80** పై (అక్షరాల ఇరవై నాలుగు లక్షల రెండు వేల తొంభై తొమ్మిది రూపాయల ఎనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 19,33,000/- **ధరావత్తు ధర రూ.1,93,300/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in** and **www.ibapi.in** నందు చూడగలరు.
అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. 9326716091, బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0816094@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 22-12-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాల్యం ఒక మొక్క వెయ్యాలి పోలియో చుక్క

రేపటి పౌరుల దేహాలన్ని
ఉక్కు కడ్డీలు కావాలి!
అందుకు వారికి బాల్యంలోనే
పోలియో టీకా వేయాలి!
కేరింతలతో సాగే బాల్యం
కారు చీకటిన పడరాదు
బాల్యం పూలహారం వంటిది
దాని దారమే తెగరాదు!
బాల్యం ఒక పూల పాదు
తెగుల దిగులు సోకరాదు

దేశంలో పోలియో
ఏ దేహానికి చేరరాదు
బాల్యం లేజివురు మొక్క
వెయ్యాలి పోలియో చుక్క!
బాల్యం ఒక చందమామ
టీకాతో కాపాడుదాము
మనపిల్లల నోటీలో
పోలియో చుక్కలు వేద్దాం!

మన బుడుతల కండరాల
దారుఢ్యం పెంచుదాం!
చచ్చుబడిన అవయవాలు
బాల్యానికి చేటు
తమను తాము పెంచలేక
బతుకంతా లోటు!

- కిలపర్తి దాలినాయుడు,
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రామభద్రపురం.

లెక్క చేయండి



పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మలను అంకెలుగా గణించి లెక్క చేయండి. సమాధానంతో సరిపోయే అంకెలు రాగానే పక్కనే బాక్సులో ఇచ్చిన బొమ్మల పక్కన రాయండి.

నేను గీసిన బొమ్మ

గుర్రం హాసిని
తొమ్మిదవ తరగతి
రాయిలాపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మీకోసం

క్యాలీఫ్లవర్ ఉడికిన తర్వాత కూడా తెల్లగా ఉండాలంటే దానిలో రెండు స్పూన్ల పాలు కలపాలి.

జీవన సౌరభం

అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉండడం జీవిత లక్ష్యం కాదు. అవకాశాలను కల్పించుకోవడమే ఆశయం.

JEEVANA జీవన the family

నడవలేని బిడ్డ కోసం ... బడికెళ్లిన తల్లి ప్రేమ

ఇది ఓ అమ్మ కథ.. ఆరోగ్యం బాగోని బిడ్డ ఆశను నెరవేర్చేందుకు బడి బాట పట్టిన ఓ తల్లి ప్రయాణం. హర్యానా సోనీపట్‌లో నివసించే సోనీ, చక్రాల కుర్చీకే పరిమితమైన తన బిడ్డ షబ్నమ్‌తో పాటు స్కూలుకు వెళుతోంది. పాఠాలు చదువుతోంది. కుటుంబం గడవాలంటే భార్యభర్త ఇద్దరూ కష్టపడాల్సిన ఆర్థిక పరిస్థితి వారిది. అయినా సరే, బిడ్డ ఆకాంక్షే వారికి ప్రధానం అయింది. చదువుకోవాలనుందని చెప్పలేకపోయిన బిడ్డ ఆశలను ఆ తల్లి హృదయం అర్థం చేసుకుంది. అందుకే షబ్నమ్‌తో పాటు బడిబాట పట్టింది. మాటలు రాని, నడవలేని బిడ్డను చదివించాలని గట్టిగా ప్రయత్నిస్తోంది.

పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి చదువు విలువ తెలుసు. ఎన్ని కష్టాలు పడినా బిడ్డలను చదివించుకోవాలనుకున్నారు. అయితే ఆ బిడ్డల్లో ఒక బిడ్డ పుట్టుకతోనే అనారోగ్యం పాలైంది. పచ్చకామెర్లతో పుట్టిన ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే, రూ.లక్ష కావాలన్నారు. అంత డబ్బు వాళ్ల దగ్గర లేదు. రోజురోజుకు బిడ్డ ఆరోగ్యం క్షీణించింది. అందరిలా మాట్లాడలేదు. నడవలేదు. చక్రాల కుర్చీకే పరిమితమైంది. తన పరిస్థితి చూసి, సోనీ, ఆమె భర్త ముంతాజ్ ఎంతో తల్లడిల్లిపోయారు. "రోగిష్టి బిడ్డను ఎదురుగా పెట్టుకుని ఎందుకు ఏడుస్తారు? కాళ్లు, చేతులు బాగా ఉన్న ఈ ఇద్దరు పిల్లలను శ్రద్ధగా పెంచండి. చదివించుకోండి. ఈ పిల్ల చదివితే ఏంటి? చదవకపోతే ఏంటి?' అన్న కఠోర మాటలు మాకు ఎదురయ్యాయి. అప్పుడు కత్తులతో పొడిచినంత బాధను అనుభవించాం. తనతో పాటు పుట్టిన అక్క, తమ్ముడు యూనిఫామ్ వేసుకుని స్కూలుకు వెళుతుంటే వాళ్ల వంకే షబ్నమ్ తదేకంగా చూసేది. అప్పుడు తన కళ్లల్లో మెరుపు చూశాను. చదువుకోవాలనుకున్నా వీలులేని నా చిట్టితల్లి వేదన తలచుకొని, నా హృదయం ముక్కలయ్యేది. ఒకసారి స్కూలుకు వెళ్లాలనుందని సైగలతో చెప్పింది. అప్పుడు నాకు సంతోషంతో పాటు దు:ఖం ఆగలేదు. అలా చెప్పిన నాలుగేళ్లకు కానీ తను స్కూల్లో అడుగు పెట్టలేదు" అని సోనీ చెబుతున్నప్పుడు బిడ్డ పట్ల తల్లి పడే ఆరాటం కనపడింది.

షబ్నమ్‌ను స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకునేందుకు స్కూలు యాజమాన్యం అంగీకరించింది. అయితే, వారు పాపతో పాటు తల్లిని కూడా ఉండమన్నారు. "ఆ పిల్లను చూసుకునేందుకు మాకు ప్రత్యేక సదుపాయాలు లేవు. కాబట్టి, నువ్వు కూడా ఇక్కడ ఉండడం మంచిది." అని టీచర్లు

సూచించారు. నేను చాలా సంతోషంగా ఒప్పుకున్నాను. నా బిడ్డ చదువుకోవడం నాకు కావాలి. అందుకే రోజంతా అక్కడే ఉండిపోవాలని నిశ్చయించుకున్నాను. ఈ సమయంలో కుటుంబానికి ఆసరాగా నా భర్తకు తోడుగా నేను కూడా సంపాదించాలి. కానీ, నా షబ్నమ్ కోరిక నెరవేర్చడమే నాకు ముఖ్యం" అంటున్నప్పుడు సోనీ కళ్లల్లో ఓ కర్తవ్యం కనిపించింది.

చిల్లర వేసేవారు

'స్కూలుకు వెళ్లే దారి చాలా ట్రాఫిక్ ఉంటుంది. దీంతో షబ్నమ్‌ని ఒళ్లో కూర్చోపెట్టుకుని చక్రాల కుర్చీ నడుపుకుంటూ స్కూలుకు వెళ్లేదాన్ని. దారి మధ్యలో కొంతమంది మమ్మల్ని యాచకులు అని భావించి చిల్లర డబ్బులు ఇచ్చేవారు. అప్పుడు నేను దు:ఖాన్ని దిగమింగుకుంటూ 'మేము స్కూలుకు వెళుతున్నాం. అడుక్కోవడానికి కాద'ని చెప్పేదాన్ని' అంటూ తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఆ తల్లి చెప్పింది.

మళ్లీ చదువుకోవాలని ...

సోనీ తన చిన్నప్పుడు మూడో తరగతి వరకూ చదివింది. బిడ్డతో పాటు రోజంతా స్కూల్లో గడుపుతున్నప్పుడు మళ్లీ చదువుకోవాలన్న కోరిక కలిగింది. అదే విషయాన్ని టీచర్ ఆర్తీసింగ్‌తో చెప్పింది. సోనీ లాంటి మహిళల్లో అక్షరాస్యత నింపేందుకు ఎంతో కాలంగా శ్రమిస్తోన్న ఆర్తీ, ఆమె అభ్యర్థనను సాదరంగా స్వాగతించారు. షబ్నమ్ చదువుతున్న రెండో క్లాసులోనే సోనీకి అడ్మిషను ఇప్పించారు.

"బిడ్డ పక్కనే కూర్చొని, పెన్సిల్ పట్టుకోవడం, గీతలు గీయడం నేర్పిస్తూ, తనతో పాటు చదువుతూ ఉన్న ముగ్గురు బిడ్డల తల్లి సోనీని చూస్తే నా మనసు ఎంతో పులకించిపోయేది. బిడ్డను అమ్మ కంటే ఇంత బాగా ఎవరు అర్థం చేసుకోగలరు? సోనీ ప్రయత్నం చూస్తుంటే షబ్నమ్ ఎప్పటికైనా మాట్లాడగలదని, నడవగలదని ఆశ పుడుతోంది. వారిద్దరినీ చూసిన వారందరూ ఆ రోజు తొందరగా రావాలని కోరుకుంటారు." అని ఆర్తీ చెబుతున్నారు.

షబ్నమ్ భవిష్యత్తులో నడవొచ్చు, నడవలేక పోవొచ్చు. మాట్లాడొచ్చు, మాట్లాడలేక పోవచ్చు. అయినా ఆ తల్లి తన ప్రయాత్నాలు ఆపదు. సోనీ కథ చదువుతుంటే, తమకు వీలున్నా, వీలుపడకపోయినా అనారోగ్యంతో బాధపడుతున్న బిడ్డల కోసం పరితపించే ఎందరో అమ్మలు స్ఫురణకు వస్తారు.

ఆర్తి ... ఓ మంచి ఉపాధ్యాయిని!

ఆ స్కూలు ఉపాధ్యాయురాలు ఆర్తీసింగ్‌ది కూడా చెప్పుకోవాల్సిన కథ. ఆమెకు సామాజిక స్పృహ ఎక్కువ. అందరికీ చదవడం, రాయడం రావాలనేది ఆమె ఆశ.

"నా ప్రాంతంలో ఉన్న మహిళలకు చదువు నేర్పాలనేది నా ఆసక్తి. నాలాగే భావించే విద్యావంతులతో కలసి, ఒక బృందాన్ని తయారు చేశాను. మేమంతా ఇళ్లిళ్లు తిరుగుతూ అందరినీ అడిగేవాళ్లం. అప్పుడు 'మేము అక్షరాలు దిద్దుతూ కూర్చుంటే ఇంట్లో పని ఎవరు చేస్తారు? అంట్లు ఎవరు తోముతారు? బట్టలు ఎవరు ఉతుకుతారు?' అని మహిళలు ఎదురు ప్రశ్నించేవారు. ఒక్కోసారి "అంట్లు మేము తోముతాం, అక్షరాలు దిద్దండి" అని చెప్పేవాళ్లం. అయినా ఎవరూ ముందుకు రాలేదు. ఇప్పుడు సోనీ వచ్చింది. అయితే సోనీ కథ వేరు" అని ఆర్తీ టీచర్ తన గ్రామంలో తలపెట్టిన అక్షర సేద్యం గురించి వివరించారు. షబ్నం, సోనీ చదువు ఆశ ముందుకు సాగటానికి ఆమె ఒక బలమైన ఆసరా.

రంగవల్లి



15 చుక్కలు
3 వరుసలు,
3 వచ్చేవరకు

- టంగుటూరి శ్రీలక్ష్మి,
టంగుటూరు,
ప్రకాశం జిల్లా.

ముగ్గులు పంపవల్సిన మా చిరునామా :
మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు
అవాస్తవాలు చెప్పడం మానుకోవాలి

- ముఖ్యమంత్రికి సంఘాల బహిరంగ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు అనేకం చేస్తామంటూ అవాస్తవాలతో మంత్రుల బృందం ప్రకటన చేయడాన్ని అంగన్‌వాడీ సంఘాలు ఖండించాయి. ఈ మేరకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఉపాధ్యక్షులు ఎన్‌సిహెచ్ సుప్రజ, రాష్ట్ర కమిటీ సభ్యులు పి రోజా, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి జె లలితమ్మ, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ప్రధాన కార్యదర్శి జ్యోతి తదితరులు ఉమ్మడిగా ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు లేఖను గురువారం మీడియాకు విడుదల చేశారు. జగన్ సిఎంగా వచ్చిన తరువాత రూ.1000 మాత్రమే పెంచారని తెలిపారు. సెంటర్ల నిర్వహణకు ఇచ్చిన సెల్‌ఫోన్లు, అద్దెలు, టిఎ బిల్లులు, చీరలు, అంగన్‌వాడీలకే మొత్తాలను కేటాయించామని చెప్పడం అంతకన్నా అన్యాయం మరొకటి ఉండదని తెలిపారు. అంగన్‌వాడీలు 2016 నుండి వేతనాలు పెంచాలని మిలిటెంట్ పోరాటాలు జరిగాయని, క్యాంపు ఆఫీసు ముట్టడి జరిగిందని, 2016 ఏప్రిల్‌లో అంగన్‌వాడీ వర్కర్లకు రూ.4500 నుండి రూ.7000, హెల్పర్లకు రూ.2200 నుండి రూ.4500 పెంచారని తెలిపారు. మినీవర్కర్‌కు రూ.2,950 నుండి రూ.4500 చేశారని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణలో వేతనాలు పెరిగాయని, మన రాష్ట్రంలోనూ పెంచాలని దశలవారీ ఆందోళనలు చేసి చలో విజయవాడ నిర్వహించిన తరువాత 2018 జులై ఒకటో తేదీన జిఓ నెంబరు 18 ద్వారా వేతనాలు పెంచారని తెలిపారు. వర్కర్‌కు రూ.7000 నుండి రూ.10,500, హెల్పర్, మినీవర్కర్‌కు రూ.4500 నుండి రూ.6000 చేశారని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2019 జూన్‌లో జిఓ 13 ఇచ్చి రూ. 1000 మాత్రమే పెంచారని అన్నారు. హెల్పర్లు, మినీవర్కర్లకు రూ.6000 నుండి రూ.7000 చేశారని తెలిపారు. నాలుగున్నరేళ్లలో నిత్యావసర సరుకులు, గ్యాస్, కరెంటు ఛార్జీలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయని అన్నారు. వాటికి అనుగుణంగా వేతనాలు పెరగలేదని, ధరలకు అనుగుణంగా వేతనాలు రూ.26 వేలు చేయాలని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని కోరారు. అలాగే గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టులు 560 భర్తీ చేశామని చెప్పడం అవాస్తవమని, 2022 సెప్టెంబరు 18న 560 మంది పరీక్షలు రాస్తే 396 మందికి గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టులు ఇచ్చారని, ఇంకా 164 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన వారికి వెంటనే సూపర్‌వైజర్ పోస్టులు ఇవ్వాలని కోరారు. అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని అవాస్తవాలు చెబుతున్నారని, రూ.1000 వేతనం పెంచి అప్పటి వరకూ ఉన్న సంక్షేమ పథకాలన్నీ రద్దు చేశారని తెలిపారు. అంగన్‌వాడీలకు ఒక్క పథకమూ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచేయడం లేదని, నెట్ సమయానికి ఉండటం లేదని, దీంతో రిపోర్టులు వేయలేక అధికారులు పెట్టే ఒత్తిళ్లు తట్టుకోలేక అంగన్‌వాడీల్లో మానసిక ఒత్తిడి పెరిగిందని పేర్కొన్నారు. 2017 నుండి సొంత డబ్బులతోనే సెక్టార్, ప్రాజెక్టు మీటింగులకు వెళుతున్నారని అన్నారు. ఒక్కో వర్కర్‌కు కనీసం రూ.20 వేల నుండి రూ.25 వేలు వరకూ ఖర్చయ్యాయని తెలిపారు. ప్రస్తుతం వాటిని రద్దుచేస్తామని చెబుతున్నారని, ఎప్పుడు ఏదో కొత్తగా టిఎ బిల్లులు నెలలకు ఇస్తామని చెప్పడం దుర్మార్గమని పేర్కొన్నారు. నాలుగేళ్ల కాలంలో వందలాది మంది అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయారని, వారికి కనీసం బీమా అమలు కావడం లేదని అన్నారు. మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదని, బీమా అమలు చేస్తున్నట్లు చెప్పడం అవాస్తమని తెలిపారు. దశలవారీ అనేక పోరాటాలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడంతో డిసెంబరు 12 నుండి సమ్మెలో ఉన్నామని వారు తెలిపారు. గ్రాట్యుటీ అమలు చేయాలని, వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు. అలాగే సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతోపాటు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, పెండింగ్‌లో ఉన్న 164 గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టులు వేతనంతో కూడిన మెడికల్ లీవులు, లబ్ధిదారులకు మెనూ ఛార్జీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే అవాస్తవాలు ప్రచారం చేయడం సరికాదని సూచించారు.

ముఖ్యమంత్రికి రాసిన లేఖను చూపిస్తున్న సుబ్బరావమ్మ, రోజా, సుప్రజ

సంపద సృష్టించి... ప్రజా సంక్షేమాలు

- అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తాం
- కుప్పం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- గుడిపల్లి (చిత్తూరు జిల్లా)

సంపద సృష్టించి ప్రజలకు మూడింతల సంక్షేమ పథకాలు అందిస్తానని, ఈ సైకో ప్రభుత్వం పది రూపాయలు సంక్షేమం అందించి నూరు రూపాయలు ప్రజల వద్ద దోచుకుంటుందని.. నూరు రోజులు ఆగితే మన ప్రభుత్వం వస్తుందని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో గురువారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రౌడీ రాజ్యం పోవాలి.. ప్రజా ప్రభుత్వం రావాలని అంటే ప్రతిఒక్కరు సైనికులు లాగా టిడిపికి పనిచేయాలన్నారు. కుప్పం నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరు అని, అలాంటి కుప్పం నియోజకవర్గంలో వైసిపి రౌడీ మూకల వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్, గ్రీన్ హౌస్‌లు గానీ సబ్సిడీ రూపంలో ఇంతవరకు అందించిందా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులు పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్నారని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏదో ఒక రూపంలో రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారి అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని, జీతాలు పెంచాలని అంగన్‌వాడీ ఉద్యోగస్తులు వేడుకుంటుంటే వారిపై దాడులు చేసి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, మండల పార్టీ అధ్యక్షులు టిఎం.బాబు నాయుడు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

కోహ్లి పోరాడినా..

- తొలిటెస్ట్‌లో ఇన్నింగ్స్ 32పరుగుల తేడాతో టీమిండియా ఓటమి
- కోహ్లి అర్ధసెంచరీ
- బౌలింగ్‌లో మెరిసిన బర్గర్, జెన్సన్

సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలిటెస్ట్‌లో టీమిండియా ఘోర పరాజయాన్ని చవిచూసింది. సెంచూరియాన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఓవర్ నైట్ స్కోరు 5వికెట్ల నష్టానికి 256పరుగులతో మూడో రోజు ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా.. 408 పరుగులకు ఆలౌటైంది. దీంతో సఫారీ జట్టుకు 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఓవర్‌నైట్ బ్యాటర్స్ ఎల్గర్(185) భారీ శతకంతో చెలరేగాడు. జెన్సన్(84) అర్ధసెంచరీతో మెరిసాడు. వీరిద్దరూ కలిసి 6వ వికెట్‌కు 111పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ జోడీని శార్దూల్ విడదీశాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్‌ను త్వరగా పెవీలియన్‌కు చేర్చడంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 408పరుగుల వద్ద ముగిసింది. బుమ్రాకు నాలుగు, సిరాజ్‌కు రెండు, శార్దూల్, ప్రసిథ్, అశ్విన్‌కు ఒక్కోవికెట్ దక్కాయి. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. సౌతాఫ్రికా పేసర్ల ధాటికి 131 పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లి (76; 82 బంతుల్లో 12ఫోర్లు, సిక్సర్) ఒంటరి పోరాటానికి తోడు.. శుభ్‌మన్ గిల్(26) పరుగులు చేశాడు. మిగతా ఆటగాళ్లలందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో బర్గర్‌కు నాలుగు, మార్కో జెన్సన్‌కు మూడు, రబాడకు రెండు వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 245 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎల్గర్(185)కు లభించగా.. రెండో, చివరి టెస్ట్ కేప్‌టౌన్ వేదికగా జనవరి 3నుంచి ప్రారంభం కానుంది.

స్కోర్‌బోర్డు...

భారత్ తొలి ఇన్నింగ్స్: 245

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 408

భారత్ రెండ్ ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)వెర్రెయనె (బి)బర్గర్ 5, రోహిత్ (బి)రబడా 0, శుభ్‌మన్ (బి)జెన్సన్ 26, కోహ్లి (సి)రబడా (బి)జెన్సన్ 76, శ్రేయస్ (బి)జెన్సన్ 6, కెఎల్ రాహుల్ (సి)మార్‌క్రమ్ (బి)బర్గర్ 4, అశ్విన్ (సి)బెడింగ్హామ్ (బి)బర్గర్ 0, శార్దూల్ (సి)బెడింగ్హా మ్ (బి)రబడా 2, బుమ్రా (రనౌట్) ఎల్గర్/రబడా 0, సిరాజ్ (సి)వెర్రెయనె (బి)బర్గర్ 4, ప్రసిథ్ కృష్ణ (నాటౌట్) 0, అదనం 8. (34.1ఓవర్లలో ఆలౌట్) 131పరుగులు. **వికెట్ల పతనం:** 1/5, 2/13, 3/52, 4/72, 5/96, 6/96, 7/105, 8/113, 9/121, 10/131 **బౌలింగ్:** రబడా 12-3-32-2, బర్గర్ 10-3-33-4, జెన్సన్ 3.1-1-36-3, కొర్జి 5-0-28-0

బ్యాటింగ్‌లో రాణించారు... బౌలింగ్‌లో నిరాశపరిచారు...

- తొలి వన్డేలో ఆస్ట్రేలియా మహిళల చేతిలో ఓటమి
- జెమీమా, వస్త్రాకర్ అర్ధసెంచరీలు వృథా

ముంబయి: వాంఖడేలో జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా మహిళల జట్టు ఘన విజయం సాధించింది. ఆసీస్ యువ కెరటం ఫొబె లిచ్‌ఫీల్డ్(78), ఎలిసా పెర్రీ(75), ఆల్‌రౌండర్ తహ్లియా మెక్‌గ్రాత్(68) అర్ధ సెంచరీలతో మెరిశారు. దాంతో, ఆసీస్ భారీ టార్గెట్‌ను 46.3 ఓవర్లలోనే ఛేదించింది. రికార్డుల పరంగా చూస్తే.. మహిళల క్రికెట్‌లో ఇది రెండో అత్యధిక ఛేదన కావడం విశేషం. భారీ ఛేదనలో ఆసీస్ తొలి ఓవర్లోనే ఒక వికెట్ కోల్పోయింది. రేణుకా సింగ్ ఓవర్లో ఓపెనర్ హేలీ(0) ఔటయ్యింది. కానీ, ఎలిసా పెర్రీ(11), ఫొబే లిచ్‌ఫీల్డ్(3) భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి పైచేయి సాధించారు. వీళ్లు రెండో వికెట్‌కు 148 పరుగులు జోడించి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. అనంతరం బేత్ మూనీ(42)తో కలిసి మెక్‌గ్రాత్ (68) జట్టును విజయం వైపు నడిపించింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 282 పరుగులు బాదింది. టాపార్డర్ విఫలమైనప్పటికీ.. మిడిలార్డర్ బ్యాటర్లు జెమీమా రోడ్రిగ్స్(82), ఆల్‌రౌండర్ పూజా వస్త్రాకర్(62 నాటౌట్) అర్ధ శతకాలతో చెలరేగారు. ఓపెనర్ యాస్టికా భాటియా(49) కూడా రాణించడంతో భారత్.. ఆసీస్‌కు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. కంగారూ బౌలర్లలో అషే గార్డ్‌నర్, వరేహమ్ తలా రెండు వికెట్లు తీశారు.

కర్ణాటక రంజీ కెప్టెన్‌గా మయాంక్



బెంగళూరు: కర్ణాటక జట్టు రంజీట్రోఫీ కెప్టెన్‌గా మయాంక్ అగర్వాల్ ఎంపికయ్యాడు. కర్ణాటక క్రికెట్‌బోర్డు గురువారం ప్రకటించిన 16మంది ఆటగాళ్ల జాబితాలో స్టార్ బ్యాటర్ కెఎల్ రాహుల్‌కు చోటు దక్కలేదు. జనవరి, ఫిబ్రవరిలో భారతజట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టి20ల సిరీస్, ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న దృష్ట్యా కెఎల్ రాహుల్ పేరును పరిశీలించలేదని కర్ణాటక క్రికెట్‌బోర్డు ఆ ప్రకటనలో వెల్లడించింది. 2024 రంజీట్రోఫీ సీజన్‌లో కర్ణాటక జట్టు తొలి రెండు మ్యాచ్‌లను పంజాబ్, గుజరాత్‌లతో తలపడనుంది. అలాగే ప్రసిథ్ కృష్ణ అంతర్జాతీయ క్రికెట్‌లో బిజీ ఉన్న కారణంగా అతడి పేరును ప్రకటించలేదు.

జట్టు: మయాంక్ అగర్వాల్(కెప్టెన్), సమర్థ్, పడిక్కల్, నికిన్ జోష్(వైస్ కెప్టెన్), మనీష్ పాండే, శుభాంగ్ హెడ్జె, శరత్ శ్రీనివాస్, వ్యాసక్, కౌశిక్, కావేరప్ప, శశికుమార్, సుజయ్ సతేరి, నిశ్చల్, వెంకటేశ్, కిషన్ బెడారే, రోహిత్ కుమార్. **కోచ్:** పివి శశికాంత్, **బౌలింగ్ కోచ్:** మన్సూర్ అలీ ఖాన్, **ఫీల్డింగ్ కోచ్:** శబరీశ్ మోహన్.

పట్టు బిగిస్తున్న ఆసీస్
పాకిస్తాన్‌తో బాక్సింగ్ డే టెస్ట్

మెల్‌బోర్న్: పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండో, బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆస్ట్రేలియా పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 54పరుగుల ఆధిక్యత సంపాదించిన ఆస్ట్రేలియా జట్టు మూడోరోజు రెండో ఇన్నింగ్స్‌లో 6వికెట్ల నష్టానికి 187పరుగులు చేసింది. దీంతో ఇప్పటికే 241పరుగుల ఆధిక్యతను సంపాదించిన ఆసీస్ చేతిలో మరో నాలుగు వికెట్లు ఉన్నాయి. మూడోరోజు ఆస్ట్రేలియాను సీనియర్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్(54), మిచెల్ మార్ష్(96) ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి 5వ వికెట్‌కు ఏకంగా 153పరుగులు జతచేశారు. ఖవాజా(0), వార్నర్(6), లబూషేన్(4), హెడ్(0) నిరావపరిచారు. గురువారం ఆట నిలిచే సమయానికి క్యారీ(16) క్రీజ్‌లో ఉన్నాడు. షాహీన్ అఫ్రిది, హంజాకు మూడేసి వికెట్లు దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68